


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 186 | శుక్రవారం 20 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 186 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 20 FRIDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## గ్యాస్, చమురు నిల్వలు ఎంత ఉన్నాయో చెప్పండి: ఇంధన సంస్థలకు కేంద్రం ఆదేశాలు



న్యూఢిల్లీ : దేశంలోని చమురు, గ్యాస్ కంపెనీల వద్ద ఉన్న నిల్వలు, ఉత్పత్తి, వినియోగం, దిగుమతులకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆయా కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు దేశంలోని చమురు, గ్యాస్ కంపెనీలకు ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత ఆందోళన నెలకొంది. దేశంలో ఇంధన, గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్ర యత్నాలు చేస్తోంది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పెట్రో ల్, సహజవాయువు సరఫరా గొలుసును పర్యవేక్షించేందుకు ఒక కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేసే ఉద్దేశంతో ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆయా కంపెనీలు పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పీపీఏసీ)కు ఈ వివరాలు అందించాలని సూచించింది.

# తెలుగు జాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలి: ఉగాది వేడుకల్లో సీఎం చంద్రబాబు




అమరావతి: విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'పరాభవ' నామ సంవత్సర ఉగాది వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి, ప్రభుత్వం భవిష్యత్ కార్యాచరణను, అభివృద్ధి సంకల్పాన్ని ప్రజల ముందుంచారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు జీవితంలోని కష్టసుఖాలకు ప్రతీక అని, ఈ ఏడాది అంతా ప్రజలకు మంచే జరగాలని ఆకాంక్షించారు.

**20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం**

ఈ సందర్భంగా యువతకు ఉద్యోగాల కల్పనపై చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఇప్పటికే 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఇందులో మెగా డీఎస్సీ ద్వారా 15,940 టీచర్ పోస్టులు, ఏపీపీఎస్సీ ద్వారా 10,060, పోలీసు కానిస్టేబుళ్లుగా 5,757 మందిని నియమించామని వెల్లడించారు. ప్రైవేటు రంగంలోనూ 6.28 లక్షల ఉద్యోగాలు వచ్చాయని, ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**పుష్కరాల లోపే పోలవరం పూర్తి**

రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును రాబోయే గోదావరి పుష్కరాల లోపే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గత పాలకులు నిర్వాసితులకు పైసా కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.1,943 కోట్లు పరిహారంగా అందించిందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తికి నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దేవతల రాజధాని అమరావతిని ఇప్పుడు ప్రజారాజధానిగా తీర్చిదిద్దుతున్నామని, విశాఖ, తిరుపతి, అమరావతి కేంద్రంగా ఆర్థిక కారిడార్లు అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

**గత ఐదేళ్లు విధ్వంసం.. ఇప్పుడు సంక్షేమం**

గత ఐదేళ్ల పాలనలో ప్రజలు పండుగలు కూడా సంతోషంగా జరుపుకోలేని భయానక వాతావరణం ఉండేదని, ఒక వ్యక్తి కారణంగా రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. అందుకే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20 వేలు, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దివ్యాంగులకు చేయూత వంటి పథకాలతో ప్రతీ వ్యక్తికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తున్నామని వివరించారు. 2047 నాటికి తెలుగు జాతి ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవాలన్నదే తన ఆకాంక్ష అని చంద్రబాబు అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను విదేశాల్లోని ప్రవాసాంధ్రులు అద్భుతంగా పాటిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన 38 మందికి కళారత్న, 122 మందికి ఉగాది పురస్కారాలను సీఎం చంద్రబాబు



ప్రదానం చేశారు.

## నా ఛాంప్‌తో కలిసి ఉగాది జరుపుకుంటున్నాను: మంత్రి నారా లోకేశ



అమరావతి:తెలుగు వారి కొత్త సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన కుటుంబంతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి ఉగాది సంబరాలు చేసుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ మేరకు దేవాన్ష్‌తో కలిసి పూజలు చేస్తున్న ఫొటోలను ఆయన పంచుకున్నారు."నా ఛాంప్‌తో కలిసి ఉగాది జరుపుకుంటున్నాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ కొత్త ఏడాదిలో చేదు అనుభవాలు తగ్గి, తీపి జ్ఞాపకాలు ఎక్కువగా ఉండాలని ఆకాంక్షించారు. పండగ సందర్భంగా తన కఠినమైన డైట్‌ను ఒక రోజు పక్కన పెట్టి, పండగ భోజనాన్ని ఆస్వాదించబోతున్నట్లు సరదాగా వ్యాఖ్యానించారు .ప్రస్తుతం లోకేశ్ పంచుకున్న ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, నెటిజన్లు లోకేశ్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.అటు, నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి కూడా తెలుగు ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "తెలుగు వారందరికి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. మీరు మీ కుటుంబ సభ్యులు ఈ సంవత్సరం అంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందం గా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఉగాది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు. మన సంస్కృతి. కష్టాన్ని సుఖాన్ని సమభావంతో తీసుకోవాలనే ఆలోచనకు వేదిక. మన తొలి పండుగ అయిన ఉగాది మీ జీవితంలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను" అంటూ తన పోస్టులో పేర్కొన్నారు.

# పంచె కట్టులో మెరిసిన జగన్, సతీ సమేతంగా ఉగాది వేడుకలు



అమరావతి: తెలుగువారి కొత్త ఏడాది 'ఉగాది' ప ర్వదినాన్ని పురస్క రిం చుకుని వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ భారతి దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాం ప్ర దా య ం బ ద్ధ ం గా పంచెకట్టు, భుజాన కండువాతో విచ్చేసిన జగన్ దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఉగాది వేడుకల కోసం పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక పూజా మందిరం వంటి వేదికను ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రముఖ సిద్ధాంతి పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. పరాభవ నామ సంవత్సరంలో గ్రహగతులు, వర్షపాతం మరియు రాష్ట్ర భవిష్యత్తుపై ఆయన అంచనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు. పంచాంగ శ్రవణం ముగిసిన తర్వాత వేద పండితులు జగన్ దంపతులకు వేద ఆశీర్వచనం ఇచ్చి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జగన్ సిద్ధాంతి పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రితో పాటు వేద పండితులను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం అనంతరం జగన్ మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరికీ, పార్టీ శ్రేణులకు, అభిమానులకు హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ పరాభవ నామ సంవత్సరం అందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జగన్ ఉగాది శుభాకాంక్షలు పంచుకున్నారు.

### పవన్ కల్యాణ్ తో గంటన్నర పాటు బాలినేని భేటీ..

# వేడెక్కిన ప్రకాశం జిల్లా రాజకీయం!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, తాజాగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో సుమారు గంటన్నర పాటు సాగిన ఈ చర్చలు, ప్రకాశం జిల్లా రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేసేలా కనిపిస్తున్నాయి. ఈ భేటీలో అందరినీ ఆకర్షించిన ప్రధానాంశం... బాలినేని తన కుమారుడు ప్రణీత్ రెడ్డిని కూడా పవన్ కల్యాణ్ వద్దకు తీసుకెళ్లడం. ఒంగోలు రాజకీయాల్లో తన పట్టును నిలుపుకుంటూనే, తన రాజకీయ వారసుడి భవిష్యత్తుకు జనసేన వేదికగా బాటలు వేయాలని బాలినేని భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది. తండ్రీకొడుకులిద్దరూ పవన్‌తో ఏకాంతంగా చర్చలు జరపడం వెనుక భవిష్యత్ కార్యాచరణపై ఒక అవగాహన కుదిరినట్లు సమాచారం. వైసీపీ అధినేత జగన్ కు అత్యంత సన్నిహితుడు, స్వయానా బంధువు అయిన బాలినేని, ఆ పార్టీని వీడటం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అయితే, జనసేనలో చేరిన తర్వాత పార్టీలో ఆయనకు తగిన గుర్తింపు దక్కడం లేదనే అసంతృప్తి ఒకానొక దశలో వినిపించినా, తాజా భేటీతో ఆ అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. గంటన్నర చర్చల అనంతరం.. 'మరో నాలుగు రోజుల్లో మళ్ళీ కలుద్దాం' అని పవన్ కల్యాణ్ స్వయంగా చెప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. ఆ నాలుగు రోజుల్లో ప్రకాశం జిల్లా బాధ్యతలు లేదా కీలక పదవిపై ఒక స్పష్టమైన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# 99 రోజుల తర్వాత జైలు నుంచి పిన్నెల్లి విడుదల..

అమరావతి: పల్నాడు రాజకీయాల్లో కీలక నేత, వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలు నుంచి విడుదలయ్యారు. తెలుగుదేశం పార్టీ నాయకుల జంట హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఆయనకు గురజాల కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, నేడు ఆయన నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా జైలు వెలుపల వైసీపీ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జైలు నుంచి విడుదలైన అనంతరం పిన్నెల్లి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై నమోదైన కేసులు కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని ఆయన మండిపడ్డారు. "వెల్దుర్తి మండలంలో జరిగిన టీడీపీ వర్గాల అంతర్గత గొడవలకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆధిపత్య పోరులో జరిగిన హత్యల ఘటనలో నన్ను ఉద్దేశపూర్వకంగా నిందితుడిగా ఇరికించారు" అని ఆయన స్పష్టం చేశారు. నాడు జిల్లా ఎస్పీ సైతం ఈ ఘటనను ఇరువర్గాల మధ్య జరిగిన పోరుగా తేల్చినప్పటికీ, ప్రభుత్వం తనను అన్యాయంగా 99 రోజులు జైల్లో పెట్టి మానసిక క్షోభకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు."భవిష్యత్తులో మాకు తప్పకుండా ఒక రోజు వస్తుంది.



ఆరోజు దీని వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ బయటకు లాగుతాం. రాజకీయ నాయకులైనా, అధికారులైనా సరే... చట్టం ముందు నిలబెట్టి తీరుతాం. ఎవరినీ వదిలిపెట్టే సమస్యే లేదు" అని ఆయన హెచ్చరించారు. పిన్నెల్లి విడుదలతో మాచర్ల, వెల్దుర్తి ప్రాంతాల్లోని వైసీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. అయితే, ఇదే కేసులో ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి బెయిల్ నిరాకరించడంతో ఆయన ఇంకా జైలులోనే ఉన్నారు.

# చంద్రబాబు రాజనీతిజ్ఞుడు.. జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసింది: కోటంరెడ్డి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, నిరుద్యోగ భృతి, పారిశ్రామిక ప్రగతిపై నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు.గత 20 నెలల్లోనే 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసినట్లు కోటంరెడ్డి వెల్లడించారు. రాష్ట్రానికి ఇప్పటివరకు సుమారు రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చామని, దీని ద్వారా లక్షలాది మందికి ప్రైవేటు రంగంలో ఉపాధి లభించనుందని ధీమా వ్యక్తం చేశారు. కంప్యూటర్లు కూడు పెడతాయా? అని నాడు కొందరు విమర్శించారని... కానీ, నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారంటే అది చంద్రబాబు ముందుచూపే అని ప్రశంసించారు. గత ప్రభుత్వం అన్యాయంగా ఆయనను జైల్లో పెట్టినప్పుడు ఐటీ ఉద్యోగులంతా స్వచ్ఛందంగా మద్దతు తెలపడం ఆయన సంపాదించుకున్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. సాధారణ రాజకీయ నేత ఓట్ల కోసం ఆలోచిస్తే, నిజమైన రాజనీతిజ్ఞుడు రాబోయే తరాల గురించి ఆలోచిస్తాడని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు అదే కోవకు చెందుతారని, ప్రస్తుతం ఆయన క్వాంటమ్ వ్యాలీ వంటి అత్యాధునిక ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని ముందుకు



నడుపుతున్నారని చెప్పారు. ఇదే పరిస్థితి మరో 15 ఏళ్లు కొనసాగితే, ఆంధ్రప్రదేశ్ చిత్రపటం అద్భుతంగా మారిపోతుందని, ప్రపంచ స్థాయికి రాష్ట్రం చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా దివాలా తీసిందని, రాష్ట్రం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో నష్టపోయిందని కోటంరెడ్డి విమర్శించారు. ఇప్పుడు ఆ నష్టాన్ని పూడ్చుతూ చంద్రబాబు ఈ వయసులో కూడా ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు.

# ఎడిటోరియల్

## బడబాగ్నిలో బతుకు'బండ'లు!

భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించిన అయిదు సంవత్సరాలకు రెండు ఆధునిక ఉపకరణాలు భారతీయ గృహజీవనంలోకి ప్రవేశించాయి. అవి, ఒకటి ప్రెషర్ కుక్కర్, మరొకటి ఎల్పీజీ సిలిండర్. వీటి మూలాలు విదేశాలలో ఉన్నప్పటికీ, ఆధునిక భారతీయ కుటుంబంలో ఒక అనివార్యమైన భాగంగా, ఒక ఆకాంక్షాత్మక జీవన శైలికి ఆలంబనగా ఉన్నాయి. వంటగలో ఒకటి లేదా రెండు ప్రెషర్ కుక్కర్‌లు, ఎల్పీజీ సిలిండర్లు ఉండడమనే నేటి భారతీయ కుటుంబ ప్రతిష్ఠ, శ్రేయస్సు, సామాజిక ఆకాంక్షలకు ఒక తార్కాణం. గత శతాబ్ది సినిమాలలో హీరో లేదా హీరోయిన్ కుటుంబ పేదరికాన్ని సూచించేందుకు కట్టెల పొయ్యిపై వంట చేస్తూ, చుట్టుముట్టిన పొగతో ఊపిరాడక సతమతమవుతున్న ఒక మహిళను చూపించడం సర్వసాధారణంగా ఉండేది ఎల్పీజీ సిలిండర్‌కు ఉన్న రాజకీయ ప్రాధాన్యమూ తక్కువేమీ కాదు. గ్రామీణ ?ప్రాంతాల పేద కుటుంబాలకు పరిశుభ్రమైన వంట ఇంధనాన్ని సమకూర్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయువై-- దీనిని 2016లో ప్రవేశపెట్టారు) ఆ రాజకీయ ప్రాధాన్యానికి అద్దం పడుతుం. ప్రధానమంత్రి నుంచిఅమితానందంతో, ఎనలేని కృతజ్ఞతా భావంతో ఎల్పీజీ సిలిండర్లు అందుకుంటున్న గ్రామీణ మహిళలను చూపిస్తున్న వాణిజ్య ప్రకటనలు బీజేపీ ప్రచార వ్యూహాలలో అగ్రస్థానంలో ఉండటం రెడ్ సిలిండర్ల రాజకీయ ప్రాధాన్యాన్ని మరింతగా ?విశదం చేస్తోం. అయితే సగటు భారతీయ కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తోన్న ఎల్పీజీ ?సిలిండర్ల సరఫరా ఇప్పుడు ప్రపంచ భౌగోళిక రాజకీయాల సుడిలో చిక్కుకుం. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్‌ల యుద్ధం, పర్యవసానంగా హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఇరాన్ ఆంక్షలు విధించడంతో, లక్షలా సామాన్య కుటుంబాల వంటశాలలకూ ఆ యుద్ధతాకిడి చేరిం. భారత్‌కు దిగుమతి అయ్యే ఎల్పీజీలో అత్యధిక భాగం హోర్ముజ్ ?జలసంధి ద్వారానే రవాణా అవుతుం. ఇరాన్ పాలకులు భారత్ గుమతులకు ప్రత్యేక అనుమతినిచ్చినప్పటికీ సమస్య తీవ్రత సత్వరం తగ్గిపోయే కాదు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల అమెరికా, యూరోపియన్ దేశాలలో పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదల, వినియోగదారుల ఆగ్రహావేశాలకు ప్రపంచ మీడియా తీవ్ర ?ప్రాధాన్యం ఇస్తోం. కానీ, అభివృద్ధి చెందుతున్న దేశాలపై, మరీ ముఖ్యంగా ఆ దేశాలలోని పేదల బతుకుదెరువుల పైన పడుతున్న యుద్ధ విషమ ప్రభావాల గురించి పట్టించుకోకపోవడం పూర్తిగా గర్హనీయం.ఘన ఇంధనాలను-- వంటచెరకు వాటికొక ఉదాహరణ- మండించడం వాయు కాలుష్యానికి దారితీస్తుం, దీని ?ప్రభావం ప్రజల, ముఖ్యంగా పేదల ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటుం. వంట కార్యకలాపాలలో ఉపయోగించే ఘన ఇంధనాల ప్రభావానికి సంబంధించినాలుగు పరస్పర ?ప్రభావమున్న అంశాలు ఉన్నాయి. అవి: వర్గం, కులం, జెండర్, గ్రామీణ-పట్టణ అంతరాలు. ?ఈ ఇంధనాల ఉపయోగం పేదల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుం. ఆర్థిక స్థితిగతులు కాస్త మెరుగ్గా ఉన్న కుటుంబాలపై కూడా దీని ప్రభావం ఉన్నా, పేదలపై ఉన్నంతగా ఉండదు.ఇందుకొక కారణం జనాభా సాంద్రత. గృహ సముదాయాలు కిక్కిరిసి ఉన్న ప్రాతాలలో పేదలు నివసిస్తుంటారు. వారు ఉండే గృహాలు ఇరుకుగా ఉంటాయి. పొయ్యి నుంచి లేచే పొగ ఇల్లంతా వ్యాపించడం పరిపాటి. నిర్దిష్ట గృహంలోనివారే కాకుండా ఆ ప్రాంతంలో నివసిస్తున్న ఇతరులు కూడా ఆ కాలుష్యం బారిన పడతారు. క్విడ్ పెట్రోలియం గ్యాస్ తదితర పరిశుభ్ర ఇంధనాలు అందుబాటులో ఉండడమనేది కులంపై ఆధారపడి ఉన్నదని కూడా ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండిటిలోనూ ఎల్పీజీని ప్రధాన వంటగ్యాస్‌గా ఉపయోగించుకుంటున్న అగ్రకులాల కుటుంబాల శాతం, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తరగతులకు చెంన కుటుంబాల శాతం కంటే మూడు లేదా నాలుగు రెట్లు అధికంగా ఉన్న. ఆయా వర్గాల నివాసస్థలాలు కూడా ఆ వ్యత్యాసానికి కారణమవుతు న్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సామాజికంగా అట్టడుగువర్గాల వారుసాధారణంగా ఊరికి దూరంగా నివాసము ంటారు.ఆ ప్రదేశాలకు రవాణా సదుపాయాలు అంతగా ఉండవు. ఎల్పీజీ సిండర్లకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నా, వాటి రవాణాకు పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ కారణంగా పట్టణ ప్రాంతాలలోని పేదల కంటే గ్రామీణ ప్రాంతాల పేదలు ఆధునిక ఇంధనాలపై కాకుండా సంప్రదాయ ఇంధనాలపైనే ఆధారపడడం తప్పనిసరి అవుతోం. వంటగ్యాస్‌ను నిరుపే దలకూ అందుబాటులోకి తీసుకురావడంలో ?సరైన గుర్తింపు పొందలేకపోతున్న సంక్లిష్ట సమస్య ఇ.సంప్రదాయక ఇంధనాల (వంట చెరకు, పిడకలు, పంట అవశేషాలు మొదలైనవి)తో వంట చేసుకునే కుటుంబాలలో పొగ కాలుష్యానికి బాధితులు అవుతున్నది మహిళలు, బాలికలే. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల ?కుటుంబాలలో ఒకే విధంగా ఉంటోం. ఆహారాన్ని తయారు చేసే బాధ్యత పూర్తిగా మహిళల కావడమే ఇందుకు కారణం. కాగా వంటకు ఏ విధమైన ఇంధనాలను ఉపయోగించాలనే నిర్ణయం తీసుకోవడం సాధారణంగా పురుషుల బాధ్యతగా ?ఉంటోం. మన ?సమాజంలో ?సర్వ సాధారణంగా ఉన్న జెండర్ అసమానతల దృష్ట్యా కుటుంబ బడ్జెట్‌లో మహిళా ఆరోగ్యానికి కేటాయింపులకు ?సరైన ప్రాధాన్యం ?లభించడం అరుదు. కుమార్తెలు బాల్యం నుంచే ఇంటి పనులు, ముఖ్యంగా వంట పనుల్లో తల్లికి సహాయపడుతుంటారు. ఈ కారణంగా వారు చిన్న వయసు నుంచే వంటగదిలో పొగ కాలుష్యానికి గురవుతారు. వారిలో చాలామం జీవితాలు ఆ తరువాత కూడా అటువంటి పరిస్థితులలోనే కొనసాగుతాయి.ఇలా అనారోగ్యం పాలయ్యే అవకాశాలను తగ్గించడంతో పాటు వంటగ్యాస్ సౌలభ్యం మహిళలకు మరో శ్రేయోదాయక ప్రయోజనాన్ని కూడా సమకూరుస్తోం. ఎల్పీజీ అందుబాటులో ఉండడం వల్ల వంటచెరకును సేకరించుకోవల్సిన ప్రయాస లేకుండా పోవడంతో పాటు వంట త్వరితగతిన పూర్తవుతుం, ఫలితంగా ?మహిళలకు గణనీయమైన సమయం ఆదా అవుతుం. దీనివల్ల గృహ సంబంధ బాధ్యతల నిర్వహణలో గొడ్డు చాకిరీ, చిరాకులుతప్పిపోయి గృహిణులకు ఖాళీ సమయం లభ్యమవుతోం. ఈ తీరిక సమయాన్ని పఠనం, టీవీ వీక్షణం మొదలైన ఉల్లాసాలకు ఉపయోగించుకునే వెసులుబాటు వారికి కలుగుతోం. ఉల్లాసంగా గడపడం ద్వారా తమ ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబ పోషణకు అదనపు ఆదాయాన్ని సమకూర్చేందుకు కూడా ఆ సమయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోగలుగుతున్నారు. తత్ఫలితంగా తమకొక ఆర్థిక స్వయం ప్రతిపత్తిని సాధించుకోగలుగుతున్నారు. దమ్మిడీ జీతం, భత్యం లేకుండా అరక్షణం తీరిక లేకుండా పొద్దస్తమానం పనిచేస్తున్నా దొరకని ఆర్థిక స్వాతంత్ర్యం వంటగ్యాస్ సదుపాయంతో సమకూరుతున్న సమయ వెసులుబాటుతో లభిస్తుం. ?దీంతో ?తమ జీవనరీతులను స్వయంగా తీర్చిదిద్దుకునే సౌలభ్యం మహిళల ఆత్మగౌరవానికీ విశేషంగా దోహదం చేస్తోంది. మహిళల జీవితాల్లోని ఈ

# భావపురి బ్రాహ్మణ సదన్‌లో ఘనంగా ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణం

## కార్యక్రమంలో పాల్గొన్న కోన రఘుపతి దంపతులు



రాయల్ జర్నలిజం (బాపట్ల) మర్చి 19: పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలో సాంప్రదాయ, ఆధ్యాత్మిక వాతావరణంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భావపురి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో సూర్యలంక రోడ్‌లోని భావపురి బ్రాహ్మణ సదన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త కోన రఘుపతి దంపతులు హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణల నడుమ ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నందనవన శ్రీనివాస్ పంచాంగ శ్రవణం నిర్వహించి పరాభవ నామ సంవత్సర విశేషాలను వివరించారు. కొత్త సంవత్సరంలో గ్రహస్థితులు, రాశిఫలాలు, వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు, సామాజిక పరిణామాలపై సమగ్రంగా వివరించారు. ప్రజలందరికీ శుభఫలితాలు కలగాలని ఆకాంక్షించారు .అనంతరం కోన రఘుపతి మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సంప్రదాయాలను ప్రతిబింబించే పంచాంగ శ్రవణ కార్యక్రమాలు సమాజంలో సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సంస్కృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు, పండితులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా,



ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

# గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో మైలురాయిగా నిలిచిపోవాలి : ఎం ఎల్ ఎ. ముత్తుముల్ల అశోక్ రెడ్డి

రాయల్ జర్నలిజం (గిద్దలూరు) మార్చి 19 : గిద్దలూరు టీడీపీ కార్యాలయంలో వైభవంగా ఉగాది ఉత్సవాలు, పంచాంగ శ్రవణ కార్యక్రమం..గిద్దలూరు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణం మరియు విశేష పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తల మధ్య పండుగ వాతావరణంలో సాగింది. స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రాభివృద్ధిని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల క్షేమాన్ని కాంక్షించారు.వేద పండితులు ఈ ఏడాది ఆదాయ-వ్యయాలు, రాజపూజ్య-అవమానాలు మరియు గ్రహ గతులను వివరించారు. రాబోయే కాలంలో పార్టీ పరంగా మరియు సామాజికంగా ఉండబోయే మార్పులను పంచాంగం ద్వారా వివరించడం జరిగింది.ఎమ్మెల్యే తో పాటు పట్టణ మరియు నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, కీలక నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసి ఉగాది పచ్చడిని స్వీకరించి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యకర్తల రాకతో కిక్కిరిసిపోయింది. నియోజకవర్గ అభివృద్ధికి అశోక్ రెడ్డి నాయకత్వంలో పునరంకితం అవుతామని ఈ సందర్భంగా వారు ఉత్సాహం వ్యక్తం చేశారు.గిద్దలూరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో



ఉండాలని, ఈ కొత్త ఏడాది గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో మైలురాయిగా నిలవాలని శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు భగవంతుడిని ప్రార్థించారు..

# నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారగా : కలెక్టర్ పి. రాజబాబు



రాయల్ జర్నలిజం ఒంగోలు మార్చి 19 : ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్టతను పెంచడంతో పాటు నగర పౌరులకు మెరుగైన సేవలు అందేలా కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు ఒంగోలు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి పి రాజాబాబు పేర్కొన్నారు.గురువారం మధ్యాహ్నం ఒంగోలు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒంగోలు మున్సిపల్ కౌన్సిల్ కాలపరిమితి ఈ నెల 17వ తేదీతో పూర్తి కావడంతో ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఈ రోజు ఒంగోలు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి తోపాటు నగర పౌరులకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించి కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, నగర పౌరులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అమృత పథకం కింద ఒంగోలు నగరంలో 450 కోట్ల రూపాయలతో పనులు చేపట్టేలా టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ పనులు ఒక సంవత్సర కాలంలో పూర్తి చేసుకున్నట్లయితే నగర ప్రజలకు తాగునీటి సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. నగర అభివృద్ధి అనేది చాలా ముఖ్యమని, అభివృద్ధి తో పాటు రెవెన్యూ రాబడి పై కూడా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. టాక్స్ కలెక్షన్, రోడ్ల నిర్మాణాలు, నగరంలో పార్కింగ్ సౌకర్యాల కల్పన, ఖాళీగా ఉన్న నగర పాలక సంస్థ స్థలాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఒంగోలు నగరానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఏదోఒక పని మీద నగరానికి వస్తుంటారు, వారికి ప్రధాన కూడళ్ళలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం వుంది, దీని పై కుడా దృష్టి సారించడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో ఒంగోలు నగరాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి రాజాబాబును శాలువా కప్పి పూల బొకే ను అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ వెంకటేశ్వర రావు, ఎం హెచ్ ఓ వైష్ణవి, నగర పాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పూల బొకే లను అందచేసి ప్రత్యేక అధికారికి అభినందనలు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థకు చెందిన వివిధ సెక్షన్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం వెల్ఫేర్ హెల్ప్ సొసైటీ లోగో బ్యానర్ ఆవిష్కరణ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 19: ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ హెల్ప్ సొసైటీ లోగో బ్యానర్‌ను వేటపాలెం బాణం బీడీ అధినేత షేక్ షకీల్ అహ్మద్ సమక్షంలో స్టేట్ ప్రెసిడెంట్ మీర్‌సా బాబు ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేటలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరణ జరిగింది. అనంతరం ముస్లిం వెల్ఫేర్ హెల్ప్ సొసైటీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షకీల్ అహ్మద్‌ను నియమిస్తూ ప్రెసిడెంట్ మీర్‌సా బాబు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య షకీల్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల, వేటపాలెం సొసైటీ సభ్యులు ఇలియాజ్, కజ్జి, మగ్బుల్, వహాజ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ సభ్యులకు చేతిరుమాళ్లు



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 19: చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోట వెంకట నారాయణరావు పుట్టినరోజు సందర్భంగా సభ్యులకు గ్రౌండ్ నందు గురువారం రూ. 3000 విలువ గల చేతిరుమాళ్లు అందజేసి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ల గురుప్రసాద్, గుంటూరు శ్రీనివాసరావు, పూర్ణా, నారాయణమూర్తి, చలపతి, వీరాంజనేయులు, మోహనరావు, తుకారాం, రవి, రమణారావు, నిత్యానంద లాల్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# యూట్యూబ్ మీడియా మిత్రులకు ఉగాది పురస్కారం




రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 19 : నేచర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలో యూట్యూబ్ మీడియా మిత్రులకు ఉగాది పురస్కారాలను ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నేచర్ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ సిటిజన్ వెంకటేశ్వర్లు, కవి-ఉపాధ్యాయులు గాదంశెట్టి శ్రీనివాసరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒంగోలు యూట్యూబ్ మీడియా మిత్రులకు ఉగాది సందర్భంగా చిరు ప్రోత్సాహంగా ఈ పురస్కారాలు అందజేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలలో సక్రియంగా పాల్గొని సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. సామాజిక సేవ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించి, ఇతరులకు స్ఫూర్తిగా నిలిచిన వారిని ఉగాది పురస్కారాలతో సన్మానించడం గర్వకారణమని పేర్కొన్నారు. అదేవిధంగా చిన్నారులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ, వారిని ప్రోత్సహించేందుకు నేచర్ సేవా ఫౌండేషన్ పలు అవార్డులు, పురస్కారాలు అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ మీడియా సంతోష్, ఆర్కే మీడియా రత్నం, అక్షరం హెచ్‌టీవీ ఎండి సుబ్బారావు, పి9 శివ, ఎంఎస్ నైన్ సూరజ్, పయనించే కలం యోనా, సదా మీ సేవలో శ్రీనివాస్, ఎన్ఎస్‌బీ న్యూస్ వంశీ, బి.కె న్యూస్ భరత్ కుమార్, సి టీవీ యోహాన్, ఎల్‌సి ఈఎస్ జాతీయ కార్యదర్శి బుచ్చేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# రంజాన్ పండగ దృష్ట్యా పదవ తరగతి ఇంగ్లీషు పరీక్ష తేదీ మార్పు చేయాలి




రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 19 : పవిత్ర రంజాన్ మాసంలో ముప్పై రోజులు కటినమైన ఉపవాస దీక్షలు చేసి భక్తి శ్రద్ధలతో ముస్లింలు రంజాన్ పండుగజరుపుకుంటారు ,నెలవంక చూసి పండుగ జరుపుకునే ఆనవాయితీ లో భాగంగా ఈ సంవత్సరం మార్చి 21 శనివారం జరుపుకోనున్నారు... కానీ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వం 20వ తారీఖున సెలవు ప్రకటించింది. ఇదే సందర్భంగా 21 వతేదీన పదో తరగతి పరీక్ష షెడ్యూల్ చేయబడింది కాబట్టి పండగ రోజు పరీక్ష నిర్వహిస్తే ముస్లిం విద్యార్థులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. కావున విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని పదోతరగతి ఇంగ్లీష్ పరిక్ష తేదీని ఇరవై ఒకటిన కాకుండా మరొక తేదికి మార్పచేస్తే ముస్లిం విద్యార్థులకు మేలు చేసిన వారవుతారని ముస్లిం ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్,సయ్యద్ ఇస్మాయిల్, షేక్ మహ్మద్ రఫీ తదితరులు కోరారు.

# యువగళంలో ఇచ్చిన మాట యువతకు బాట

రాయల్ జర్నలిజం ( దర్శి) మార్చి 19 : నిరుద్యోగ యువతకు లోకేష్ అన్న ఉగాది కానుక. ఉగాది పండుగ ఉద్యోగాల పండుగగా జాబ్ క్యాలెండర్ విడుదల. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ ఉగాది సంవత్సరం రోజున మన కూటమి ప్రభుత్వం ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు యువతకు ఉగాది కానుకగా ఉద్యోగాల పండుగను ప్రకటించారు మనకి సరికొత్త ఉగాదిగా చెప్పవచ్చు. లోకేష్ అన్న యువ గళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం చాలా సంతోషకరమైన విషయం వివిధ ప్రభుత్వ శాఖల్లో పదివేల అరవై ఉద్యోగాల భర్తీకి ఏ తేదీలలో ఏ ఏ ఉద్యోగాలు వస్తాయి అన్న జాబ్ క్యాలెండర్ను ఈరోజు మన లోకేష్ విడుదల చేయడం శుభ పరిణామం. యువత భవితకు మార్గదర్శకంగా ఈ ఉగాది ప్రతి ఇంట్లో సందడి చేసుకునే విధంగా ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ను ప్రకటించారు. అంతేకాకుండా ప్రతి ఏటా ఉగాది రోజున ఉద్యోగాల ప్రకటన పండుగ ఉంటుందని కూడా మన లోకేష్ ప్రకటించడం శుభ పరిణామం. ఉద్యోగులందరూ నైపుణ్యం పోర్టల్ నందు వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకుని అలర్ట్ పొందవచ్చునని ప్రకటించారు. స్కూల్ ఎడ్యుకేషన్ లో 3,004 పోస్టులు, హోం శాఖలో 3,057 పోస్టులు, ఉన్నత విద్యా శాఖలో 1,500 ప్రొఫెసర్ పోస్టులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో 452 పోస్టులు, పంచాయతీరాజ్ అండ్ ఆర్ అండ్ బి లో 328 పోస్టులు, వాటర్ రిసోర్సెస్ లో 254 ఏఈ పోస్టులు, ఫైనాన్సులో 169 పోస్టులు, అటవీ శాఖ పర్యావరణంలో 140 పోస్టులు కు నోటిఫికేషన్ విడుదల చేయడం ఈ ఉగాదికి కూటమి ప్రభుత్వం కానుకగా చెప్పవచ్చు. ఇచ్చిన మాట ప్రకారం మన కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా ఐటీ విద్యాశాఖ మాత్యులు






నారా లోకేష్ బాబు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా పరిశ్రమలను ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న నిర్మాణం చేస్తూ ఐటీ రంగాన్ని బలోపేతం చేస్తూ టీచర్ పోస్టులను భర్తీ చేసి మెగా డీఎస్సీ ని ప్రకటించిన మన మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని అభిమానించాలని దీవించాలని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు.

# అలరించిన ఉగాది కవి సమ్మేళనం



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 19 : ఉగాది సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యం లో ఒంగోలు రైస్ మిల్లర్ అసోసియేషన్ హాల్ లో నిర్వహించబడిన ఉగాది వేడుకల్లో కవి సమ్మేళనం, చిన్నారుల నృత్యాలు అలరించాయి. ప్రముఖ కవి పొన్నూరు శ్రీనివాసులు వ్యాఖ్యాత గా నిర్వహించబడిన కవి సమ్మేళనం లో ఎనిమిది మంది కవులు తమ పద్య, వచన కవితలు వినిపించారు. మహతి తన్నీరు బాలాజీ, ఆళ్ల వెంకటేశ్వర్లు, పెండ్యాల గాయత్రి, వి.మురలీ మోహన్, బి.శ్రీనివాస్, వెంకట్రావు, సునీత , నాగేశ్వర రావు తదితరులు సామాజిక అంశాలపై చైతన్యం కలిగిస్తూ, తెలుగు సంవత్సరాది ఉగాది విశ్వానికి శుభాలు చేకూర్చాలనితమ కవితలను వినిపించారు. వీరిని శాలువ, మెమెంటో తో జిల్లాయంత్రంగం సత్కరించారు.

# డా. రాజ్ కుమార్‌కు ఉగాది పురస్కారం



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 19:
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని దేవాంగపురి గ్రామంకు చెందిన శ్రీ స్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కార్ అవార్డులు -- 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న డా. జి. రాజ్ కుమార్‌కు మెడిసిన్ విభాగంలో ఉగాది పురస్కార్ అవార్డును గురువారం దేవాంగపురి సీనియర్ టీడీపీ నాయకులు, శ్రీ గౌతమ్ హ్యాండ్లూమ్ ప్రతినిధి సిద్ధిబుచ్చేశ్వరరావు, వేటపాలెం మండల సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ నాసిక వీరభద్రయ్య చేతులు మీదుగా ప్రధానం చేశారు. సమాజానికి అంకితభావంతో సేవలందిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు గాను ఈ అవార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డా. ఎన్.బి.వి. శివాజీ, చీరాల వ్యసాయ కమిటీ డైరెక్టర్ పింజల శైలజ, కమిటీ సభ్యురాలు షేక్ ఖాసీంబీ పాల్గొన్నారు.

# హార్టికల్చర్ హబ్‌గా రూపుదిద్దుకుంటుంది : శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి



రాయల్ జర్నలిజం మార్కాపురం మార్చి 19 : మార్కాపురం పట్టణంలోని కలెక్టరేట్లో ఘనంగా ఉగాది పరాభవ నామ ఉగాది ఉత్సవాలు మార్కాపురం జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత తొలి ఉగాది ఉత్సవాల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి , మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు , తెలుగుదేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా పండితులను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మరియు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు గారు వారిని సన్మానించారు. అనంతరం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ మార్కాపురం మరియు మార్కాపురం జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని గత సంవత్సరంలో ప్రజలకు అంతా మంచి జరిగిందని మార్కాపురం జిల్లా కూడా ఏర్పడిందని ఈ పరాభవ నామ సంవత్సరం మార్కాపురం జిల్లాకి అంతా మంచి జరుగుతుందని ఈ ప్రాంతం త్వరలోనే హార్టికల్చర్ హాబ్ గా రూపుదిద్దుకుంటుందని త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు.

# చీరాల వన్ టౌన్ ఎస్ఐ భాస్కరరావు మృతి

- తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్
- పోలీస్ లాంఛనాలతో ఎస్సై అంతిమయాత్ర




రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 19:
చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వల్లాగి భాస్కరరావు మార్చి 18వ తేదీ బుధవారం ఉదయం ఆయన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆయన స్వగృహంలో గురువారం ఉంచారు. చీరాల వన్ టౌన్ ఎస్ఐ భాస్కరరావు మృతి పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసి అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ అధికారిని కోల్పోవడం తీరని లోటని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ మోయిన్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఐ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మట్టిఖర్చుల నిమిత్తం రూ. 1,00,000 నగదును ఎస్ఐ సతీమణికి అందజేశారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో చీరాల డిఎస్పీ పార్థివ దేహ పేటికను స్వయంగా మోశారు. రాంనగర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపున ఉన్న స్మశానవాటికలో కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. వల్లాగి భాస్కరరావు 1982 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి తన కృషి, నిబద్ధత, నిజాయితీతో క్రమంగా వివిధ హోదాల్లో పదోన్నతులు పొంది ఎస్ఐ హోదాలో చీరాల 1 టౌన్‌లో విధులు నిర్వహించారు. సుమారు 42 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ మోయిన్, 1 టౌన్ సిఐ ఎస్. సుబ్బారావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉగాది సందర్భంగా శ్రీ క్షీర భవన్నారాయణ స్వామి దర్శనం చేసుకున్న జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల) మర్చి 19: శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ బాపట్ల పట్టణంలోని ప్రసిద్ధ “శ్రీ క్షీర భవన్నారాయణ స్వామి” వారి దేవస్థానాన్ని సాంప్రదాయ దుస్తుల్లో దర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎస్పీకి ఆలయ నిర్వాహకులు, వేద పండితులు ఘన స్వాగతం పలికి పూర్ణకుంభంతో ఆహ్వానించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు తెలుగు నూతన సంవత్సరమైన ‘శ్రీ పరాభవ నామ సంవత్సరా’నికి సంబంధించిన పంచాంగాన్ని ఆయనకు అందజేసి, నూతన సంవత్సర విశేషాలను వివరించారు. ఎస్పీ స్వామివారి ఆశీస్సులు పొందుతూ జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు, ముందుగా జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని, వారు చేపట్టే ప్రతి కార్యంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పండుగ సందర్భంగా శాంతి భద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఎలాంటి అపోహలకు, వదంతులకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, పండుగ వేళల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పట్టణ సీఐ ఆర్. రాంబాబు, ఇతర పోలీస్ అధికారులు, ఆలయ నిర్వాహకులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# మట్టి నమూనా నివేదికల ఆధారంగా ఎరువుల మోతాదులను నిర్ణయించాలి

## వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డా.కె.జయలలిత




రాయల్ జర్నలిజం బాపట్ల మార్చి 19: రైతులు నేలలో మట్టి నమూనా పరీక్షలు చేయించి, పోషక లోపాలను గుర్తించి నివారణ చర్యలను చేపట్టడంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పంటల శరీర ధర్మ శాస్త్ర విభాగాధిపతి డా.కె.జయలలిత అన్నారు. వ్యవసాయ కళాశాలలో ప్రధాన పంటలలో వచ్చే పోషకాల లోపాలు నివారణ అను అంశంపై జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎరువులను అధికంగా వాడినా, లేక తక్కువగా వాడినా అవి నేలపై ప్రతికూల ప్రభావాన్ని చూపెడతాయని, నేలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం వచ్చిన నివేదికల ఆధారంగా ఎరువుల మోతాదులను నిర్ణయిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నత్రజని, భాస్వరం, పోటాష్ వంటి ప్రధాన పోషకాలను నేలకు సమతుల్యంగా అందించాలన్నారు. రసాయనిక ఎరువులతోపాటు సేంద్రియ ఎరువులను వాడితే నేల సారవంతమవుతుందని, రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను ఆచరిస్తూ శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తే తక్కువ ఖర్చుతోనే ఎక్కువ దిగుబడులను పొందవచ్చన్నారు. గోవిందపురం మరియు పూండ్ల గ్రామాలకు చెందిన రైతులు ఈ శిక్షణలో పాల్గొని తగు సూచనలను పొందారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.ఏ.ఆర్. ఎస్.సి. ఉప ప్రణాళిక కో ఆర్డినేటర్ డా. బి. అపర్ణ, డా.జి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 19: 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి చీరాల ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ నందు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్. ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు ప్రభుత్వం ఏప్రిల్ 30ను చివరి తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 250, ఓసీ, బీసీ విద్యార్థులు రూ. 300 దరఖాస్తు రుసుము చెల్లించి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, కాలేజీలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులు అందుబాటులో ఉండగా, ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# ఉగాది సందర్భంగా పేద విద్యార్థులకు నగదు బహుమతులు



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 19

పట్టణంలోని తూర్పు సత్రం నందు శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా శ్రీ పేరం గరుడాచలం నాయుడు ధర్మ సత్రం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హైస్కూల్, గర్ల్స్ హై స్కూల్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున నగదు అందజేశారు. అలాగే విద్యార్థులకు రీడింగ్ ప్యాడ్స్ కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు సత్రం చైర్మన్, గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి కుమారి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాపట్ల దేవదాయ కార్య నిర్వహణ అధికారి ఎం.వి శ్రీనివాస వర్మ, చాపల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవాంగ గాయత్రి పీఠాధిపతికి ఘన సత్కారం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 19:

శ్రీ పరాభవ నామ ఉగాది సందర్భంగా ఇటీవల శ్రీశైల దేవాంగ గాయత్రీ పీఠాధిపతులుగా పట్టాభిషిక్తులైన శ్రీ దేవల పరబ్రహ్మ నందనాథులు స్వామివారినీ బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం గురువారం మండలంలోని రావూరిపేటలో గల వారి స్వగృహంలో కలిసి అభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామిజీ రచించినటువంటి వీరశైవ సిద్ధాంత బోదామృతం, శ్రీ దేవర దాసమయ్య ఇష్టలింగా దర్శనం పుస్తకాలు పంపిణీ చేశారు. తదుపరి స్వామివారు శ్రీ పరాభవ నామ తెలుగు ఉగాది పర్వదినం సందర్భంగా బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు యారాసు అరుణ్ బాబు, చింతా రాము, బూసం శ్రీను, పిచ్చుక భార్గవ్, పన్నెం మోహన్రావు, గుంటూరు బ్రహ్మం, గుత్తి సదాశివరావు, దేవన గంగాధర్ రావు, బొడ్డు వెంకట సుబ్బారావు, దోగుపర్తి రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెడుకు పరాభవం తప్పదు



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 19: పరాభవ ఉగాది మనుషుల్లో చెడు భావనల మీద మాత్రమే ప్రభావం చూపిస్తుందని, ఈ ఏడాది వ్యసనాలకు, దుష్ట శక్తులకు పరాభవం తప్పదని బాపట్ల జిల్లా రచయితల సంగం అధ్యక్షుడు తిమ్మన శ్యామ్ సుందర్ అన్నారు. జిల్లా గ్రంథాలయంలో జరిగిన పరాభవ ఉగాది వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పరాభవ ఉగాది ప్రభావం వలన ఈ ఏడాదంతా ప్రతి ఒక్కరికీ పరాభవాలతో గడుస్తుందని భావించడం సరికాదని, మంచికి, చెడుకి నిత్యం సంఘర్షణలు జరుగుతూనే ఉంటాయని, ఆ సంఘర్షణలో చివరకు చెడుకు పరాభవం తప్పదని, ప్రజలు ఆ కోణంలో తమ మనసును స్థిరపరుచుకొని ఆనందోత్సవాలతో మెలగాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో ఆక్సి, ఎం.మాల్యాద్రి తదితర కవులు తమ కవితా గానాలతో సభికులను అలరించారు. తొలుత తోటకూర వేంకటకవి రచించిన శ్రీ కనక దుర్గా శతకము పద్య కావ్యాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారి శివాజీ గణేశన్ ఆవిష్కరించారు. ప్రముఖ పద్యకవి పోలాసం వీరాంజనేయులు కావ్య సమీక్ష చేసారు. షేక్ బాబా వలి, కూరగాయల రామ మోహన రావు తదితరులు పాల్గొని ఉగాది సందేశాన్ని వినిపించారు.

# మాజీ ఎంపీపీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే కొండయ్య



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 19:

వేటపాలెం మండల మాజీ ఎంపీపీ రొండా పట్టాభిరామిరెడ్డి పార్థివదేహాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య గురువారం మండలంలోని పందిళ్ళపల్లి నందలి వారి నివాసంలో సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కె. జనార్ధన్, టీడీపీ నాయకులు పి. బాలచంద్ర, లింగమూర్తి, అశోక్, లాల్ అహ్మద్, జనసేన నాయకులు ఆర్ కె. నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉగాది వేడుకలు



రాయల్ జర్నలిజం బాపట్ల (మార్చి), 19: శ్రీపరాభవ తెలుగు కొత్త (యుగం)సంవత్సరానికి ఆదిగా ఉండే ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందాలను నింపిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. శ్రీపరాభవ నామ సంవత్సరం 2026 ఉగాది పండుగ వేడుకలు గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఘనంగా జరిగాయి. తొలుత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు మేళతాళాలతో కలెక్టరేట్ లోకి ఘనంగా ఆహ్వానం పలికారు. పవన్ కుమార్ అవధాని పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉగాది పచ్చడిని అతిథులకు అందజేశారు. తదుపరి రాశి ఫలాలు, తిథులు నక్షత్రాల స్థితిగతులు, అభివృద్ధికి దోహదపడే అంశాలను ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంచాంగాన్ని విడుదల చేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ పంచాంగాన్ని పంపిణీ చేశారు. తదుపరి చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఉగాది పండుగ సందర్భంగా పలువురికి ఉగాది పురస్కారాలను కలెక్టర్ అందజేశారు. జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో అభివృద్ధివైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆకాంక్షించారు. ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని కుటుంబాలన్ని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు నైతిక విలువలతో పిల్లలను పెంచాలని, జిల్లా యంత్రాంగం కుటుంబంగా మెలగాలన్నారు. సీజనల్ పంటలు వృద్ధి చెందాలని, ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా అభివృద్ధి చెందడానికి అన్ని పరిస్థితులు, అవకాశాలు ఇప్పుడే సమకూరుతున్నాయన్నారు. కాబట్టి ప్రజలు గమ్యం, దిశ లేని వారిగా ఎవరు ఉండరాదన్నారు. ప్రతి ఒక్కరు తాము ఎంచుకున్న లక్ష్యం వైపు అడుగులు ముందుకు వేయాలన్నారు. తెలుగు నూతన సంవత్సరం వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. భారత సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోకుండా వైభవంగా వేడుకలు జరపడం అభినందనీయమన్నారు. భవిష్యత్తు ప్రణాళికపై వేద పండితులు మంచి సూచనలు, సలహాలు ఇవ్వడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఆధ్యాత్మిక ప్రాంతాలలో మనస్సు నెమ్మదిగా ఉంటుందని, మనస్సు, శరీరం స్వస్థత పొందుతుందన్నారు. జిల్లా యంత్రాంగం అభివృద్ధిని కాంక్షిస్తూ, బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. బాపట్ల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ కోరారు. విద్యా, పర్యాటక రంగాలలో బాపట్ల జిల్లా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే స్ఫూర్తితో అధికారులు, ప్రజలు సహకరించాలన్నారు. శ్రీపరాభవ నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ మంచి జరగాలని ఏపీ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ అన్నారు. ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉగాది పురస్కారాలను అందించారు. దేవాదాయ శాఖలో విశేష సేవలు అందించిన నారాయణ శ్రీనివాసాచార్యులు, పవన్ కుమార్ అవధాని, ఫణి కుమార్ స్వామి, వేదాంత మురళీమోహన్, తెలుగు భాష వ్యాప్తిపై విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులు చుండూరు వెంకటేశ్వర్లు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పి శ్రీరామచంద్రమూర్తి, ఎం కోటేశ్వరరావు, అల్లూరి శివ కోటేశ్వరరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి షాలేము రాజు, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ లకు ఉగాది పురస్కారాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎం నాగయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ట్రైన్ ప్రయాణికులకు తీపి కబురు.. ఈజీగా అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు, క్యూలో నిలబడకుండానే..!

హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం కాచిగూడ స్టేషన్‌లో పోర్టబుల్ టికెట్ వెండింగ్ యంత్రాలను ప్రవేశపెట్టింది. దీనివల్ల ప్రయాణికులు క్యూలో నిల్చోకుండానే స్టేషన్ ఎంట్రన్స్ వద్ద ఉండే టీటీఈల నుంచి అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు పొందవచ్చు. నగదు లేదా యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే వెసులుబాటు ఉన్న ఈ వ్యవస్థను త్వరలో అన్ని ప్రధాన స్టేషన్లకు విస్తరించనున్నారు.ట్రైన్ ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే తీపి కబురు చెప్పింది. రైల్వే స్టేషన్లలో అన్‌రిజర్వ్‌డ్ టికెట్ల కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే ఇబ్బందులు ఉండవు. ప్రయాణికుల రద్దీని తగ్గించి, టికెట్ల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అత్యాధునిక పోర్టబుల్ టికెట్ వెండింగ్ మిషన్లను రంగంలోకి దించింది. హైదరాబాద్ డివిజన్‌లో మొట్టమొదటిసారిగా కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఈ వినూత్న సేవలను ప్రారంభించారు.సాధారణంగా టికెట్ కౌంటర్ల వద్ద ఉండే రద్దీ కారణంగా చాలా మంది ప్రయాణికులు ట్రైన్ మిస్ అయ్యే ప్రమాదం ఉంటుంది. దీనిని నివారించేందుకు, స్టేషన్ ప్రవేశ ద్వారాల వద్ద ఉండే టీటీఈల వద్దే ఈ పోర్టబుల్ యంత్రాలను అందుబాటులో ఉంచారు. ప్రయాణికులు నేరుగా టీటీఈని సంప్రదించి తమ గమ్యస్థానాన్ని చెబితే సెకన్ల వ్యవధిలో టికెట్ జారీ చేస్తారు. ప్రస్తుతం కాచిగూడలో మూడు షిఫ్టుల్లో ముగ్గురు టీటీఈలు ఈ సేవలను అందిస్తున్నారు. ఈ యంత్రాలు మొబైల్ థర్మల్ ప్రింట్ సాంకేతికతతో పనిచేస్తాయి. టీటీఈల వద్ద ఉండే మొబైల్ యూటీఎస్ యాప్‌ను ఈ పోర్టబుల్ ప్రింటర్‌కు అనుసంధానిస్తారు. ఇది సెకనుకు 80 ఎంఎం వేగంతో టికెట్లను ప్రింట్ చేస్తుంది.ప్రయాణికులు క్యాష్ లేదా యూపీఐ ద్వారా సులభంగా చెల్లింపులు చేయవచ్చు. ప్లాట్‌ఫారమ్ టిక్కెట్లు, అన్‌రిజర్వ్‌డ్ జనరల్ టిక్కెట్లు, ఎంఎంటీఎస్ టిక్కెట్లను కూడా ఈ యంత్రం ద్వారా పొందవచ్చు. కాచిగూడ స్టేషన్ నుంచి నిత్యం 120 ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు, 40 ఎంఎంటీఎస్ సర్వీసులు నడుస్తున్నాయి. ప్రతిరోజూ సుమారు 55 వేల మంది ప్రయాణికులు ఇక్కడ నుంచి ప్రయాణం సాగిస్తుంటారు. ఇప్పటికే స్టేషన్‌లో ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మిషన్లు ఉన్నప్పటికీ, సాంకేతిక అవగాహన లేని వారికి లేదా అత్యవసరంగా వెళ్లే వారికి ఈ పోర్టబుల్ మిషన్లు వరంగా మారనున్నాయి. ఏటీవీఎంల ద్వారా రోజుకు సగటున 200 మంది టికెట్లు పొందుతుండగా.. పోర్టబుల్ యంత్రాల ద్వారా ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

# రూ.70వేల కోట్ల పెట్టుబడితో భారీ పరిశ్రమ..

## నక్కపల్లి మరో గాజువాక కాబోతోందా.. ఏకంగా లక్ష ఉద్యోగాలు!



అమరావతి : ఏపీలో మరో భారీ పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపనకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్నారు. స్టీల్ ప్లాంట్ రాకోత నక్కపల్లి ప్రాంతంలో మరో గాజువాక కావడం ఖాయం అంటున్నారు. స్టీల్ ప్లాంట్ రావడంతో భారీగా ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు ఒక్కొక్కటిగా క్యూ కడుతున్నాయి.. ప్రభుత్వంతో ఒప్పందం తర్వాత వరుసగా గ్రౌండ్ అవుతున్నాయి. తాజాగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో.. ఏఎంఎన్ఎస్ (ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా) దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. మార్చి 23న మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన ముహూర్తం ఫిక్స్ చేశారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ రాకతో నక్కపల్లి మరో గాజువాక కావడం ఖాయం అంటున్నారు. గాజువాకకు సమీపంలో స్టీల్‌ప్లాంట్‌తో దశ తిరిగింది.. అలాగే లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాయి. ఇప్పుడు నక్కపల్లి దగ్గర మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో భారీగా ఉద్యోగ అవకాశాలు ఖాయం అంటున్నారు.నక్కపల్లి దగ్గర మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుతో ఏకంగా లక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుతో అనుబంధంగా మరికొన్ని యూనిట్లు కూడా రాబోతున్నాయని.. కొత్తగా మరో పోర్టు కూడా కూడా ఏర్పాటవుతుంది అంటున్నారు. మిట్టల్ స్టీల్‌ప్లాంట్ దేశంలోనే అతిపెద్ద పెట్టుబడులలో ఒకటిగా నిలుస్తుందని చెబుతున్నారు. ఆర్సెలాల్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్ సంస్థలు స్టీల్ ప్లాంట్‌ను మొత్తం రూ.1.35 లక్షల కోట్ల అంచనాతో ఏర్పాటు చేస్తున్నారు. తొలి విడతలో రూ.70వేల కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నారు.ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా.. తొలి దశగా రూ.70వేల కోట్లతో 8.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమను ఏర్పాటు చేయబోతుంది. ఈ ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఏపీ ప్రభుత్వం 2200 ఎకరాలు కేటాయించిన సంగతి తెలిసిందే. 2024 ఆగస్టులో 30న స్టీల్‌ప్లాంట్ కోసం భూమిని కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరామని.. 2024 సెప్టెంబర్‌లో భూమికి సంబంధించి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్లు సంస్థ సీఈవో దిలీప్ తెలిపారు. 2024 నవంబర్‌కు భూమిని కేటాయించారని.. వచ్చే వారం శంకుస్థాపన చేయబోతున్నట్లు ప్రకటించారు. 2028 చివర్లో కానీ.. 2029 ప్రారంభంలో కానీ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించేలా టార్గెట్ పెట్టుకున్నామన్నారు. 2030 నాటికి తొలిదశ పనులు పూర్తి చేస్తామన్నారు.ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్‌కు ప్రస్తుతం గుజరాత్‌లోని ప్లాంట్‌లో 9 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేసే ప్లాంట్ ఉందని.. దానిని 15 మిలియన్ టన్నులకు విస్తరించబోతున్నట్లు దిలీప్ తెలిపారు. ఏపీకి పొరుగున ఉన్న ఒడిశాలో కూడా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నామన్నారు. నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కాబోతున్న స్టీల్‌ప్లాంట్ ప్రాజెక్టు కోసం ఏపీ ప్రభుత్వం ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థతో ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఎదురైన ఇబ్బందుల్ని పరిష్కరించిందన్నారు దిలీప్.ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్న స్టీల్ ప్లాంట్ కోసం అదనంగా రెండు పైప్‌లైన్ల కోసం అనుమతి తీసుకుంది. ఈ పైప్‌లైన్ల ద్వారా ఐరన్ ఓర్‌ను ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఏపీకి తరలిస్తారు. అయితే పైప్‌లైన్లకు సంబంధించి ఎన్ఎండీసీ నుంచి అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఇప్పటికే 267 కిలో మీటర్ల పైప్‌లైన్ ద్వారా ఐరన్ ఓర్ సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు చేసింది. అయితే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగి ఆ సమస్యను పరిష్కరించారు. దీంతో పాత పైప్‌లైన్లతో పాటుగా కొత్తగా ఏర్పాటు చేయబోతున్న మిట్టల్ స్టీల్‌ప్లాంట్ కోసం మరో రెండు పైప్‌లైన్లు ఏర్పాటు చేసేందుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ స్టీల్‌ప్లాంగ్ ఏర్పాటుతో 673 కుటుంబాలపై ప్రభావం పడుతుండగా.. వీరందరికి పునరావాసం కల్పించనున్నారు.

# ఏపీలో ఎఫ్ఆర్‌ఏ పట్టాదారులకు శుభవార్త.. 90శాతం రాయితీతో పరికరాలు ఇస్తారు



అమరావతి : ఏపీ ప్రభుత్వం ఎఫ్ఆర్ఏ పట్టాదారులకు భారీగా రాయితీలు ప్రకటించింది. 100శాతం రాయితీపై సూక్ష్మ సేద్యం అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే తుంపర సేద్యానికి అవసరమైన పరికరాలను 90శాతం రాయితీపై అందిస్తోంది. రాష్ట్రంలో ఎనిమిది జిల్లాల్లో 2.26 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని అధికారులు చెబుతున్నారు. ఎఫ్ఆర్ఏ పట్టాలు ఉండి ఈ పథకానికి అర్హులైనవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎఫ్ఆర్ఏ (అటవీ హక్కుల చట్టం-ఫారెస్ట్ రైట్స్ యాక్ట్) పట్టాదారులకు తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో ఎనిమిది జిల్లాల్లో ఉన్న పట్టాదారులకు 100శాతం రాయితీపై సూక్ష్మ సేద్యం దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 90శాతం రాయితీతో తుంపర సేద్యానికి అవసరమైన పరికరాలను కూడా అందివ్వనున్నారు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతోరాష్ట్రంలో మొత్తం 2.26 లక్షల మంది ఎఫ్ఆర్ఏ పట్టాదారులకు లబ్ధి చేకూరుతుందని చెబుతున్నారు. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ఏలూరు, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో ఎఫ్ఆర్ఏ పట్టదారులకు బిందు, తుంపర సేద్యం పరికరాలు అందిస్తారు. ధాత్రి అబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద ఈ పరికరాలను సమకూర్చనున్నారు.సూక్ష్మసేద్యానికి ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద చిన్న, సన్నకారు రైతులైతే 55%, పెద్ద రైతులైతే 45% రాయితీ పథకం అమలు చేస్తున్నారు. కేంద్రం నుంచి 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుంచి 40% చొప్పున భరిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఏపీప్రభుత్వం 100శాతం రాయితీ ఇస్తోంది. అదే మిగిలిన చిన్న, సన్నకారు రైతులకు 90% రాయితీ అమలు చేస్తోంది. అదే పెద్ద రైతులు ఉంటే 70శాతం రాయితీ కల్పిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం కేంద్రం రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని భరిస్తోంది. అయితే తాజాగా కేంద్రం ఎఫ్ఆర్ఏ పట్టాదారులకు కేంద్రం 100% రాయితీ భరించాలని నిర్ణయించింది. ప్రస్తుతం తుంపర సేద్య పరికరాలపై 50% రాయితీ అందిస్తుండగా.. ఇప్పుడు కేంద్రం ఎఫ్ఆర్ఏ పట్టాదారులకు ఏకంగా 90% చొప్పున రాయితీ అందించనుంది.అర్హత ఉన్న ఎఫ్ఆర్ఏ (అటవీ హక్కుల చట్టం-ఫారెస్ట్ రైట్స్ యాక్ట్) పట్టాదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 100% రాయితీపై సూక్ష్మసేద్యం చేసుకునే అవకాశం వచ్చింది. ఇటు తుంపర సేద్య పరికరాలపై 90% రాయితీ ఇస్తారు. అయితే ఎనిమిది జిల్లాల్లోని ప్రజలకు మాత్రమే ఈ రాయితీ దక్కుతుంది. ఈ రాయితీలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం వ్యవసాయశాఖ అధికారుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు.

# ఏపీలో కాంట్రాక్టర్లకు ఉగాది కానుక.. రూ.2 వేల కోట్లు విడుదల, పేదల కోసం మరో ఫైల్‌పై సీఎం సంతకం

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 50వేల మంది చిన్న కాంట్రాక్టర్లకు ఊరటనిచ్చింది. వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు దాదాపు రూ. 2 వేల కోట్ల విలువైన బిల్లుల చెల్లించింది. ఈ మేరకుఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది రోజు పేదలకు కీలకమైన సీఎంఆర్ఎ ఫైల్‌పై సంతకం చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది సందర్భంగా చిన్న కాంట్రాక్టర్లకు తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేసింది. రాష్ట్రంలో 50 వేలమంది చిన్న కాంట్రాక్టర్లకు ఊరటనిస్తూ.. మొత్తం రూ.2 వేల కోట్ల బిల్లుల చెల్లింపునకు ఆర్థికశాఖ ఆదేశాలు ఇచ్చింది. కాంట్రాక్టర్లకు ఉగాది రోజు బిల్లులు చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కాంట్రాక్టర్ల బ్యాంక్ అకౌంట్‌లలో ఇవాళ డబ్బులు జమ చేయనున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపై ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ఫోకస్ పెట్టారు. రెండు రోజులుగా అధికారులతో కసరత్తు చేసి.. చివరికి బిల్లుల్ని క్లియర్ చేశారు. ఏపీ ప్రభుత్వం చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బంది పడకుండా నిధుల్ని విడుదల చేసింది. ఈ 50వేలమందిలో రూ.కోటిలోపు పనులు చేసినవారు ఎక్కువమంది ఉన్నారట. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎస్డీఆర్ఎఫ్-ఎస్డీఎంఎఫ్ కింద రాష్ట్రంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం విడుదల చేసిన డబ్బుల్ని చెల్లించనున్నారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది రోజు పేదలకు అండగా.. కీలకమైన ఫైల్‌పై తొలిసంతకం చేశారు. పేదవారికి ఊరటనిస్తూ రూ.55.63 కోట్ల సీఎంఆర్ఎఫ్ ఫైల్‌పై సంతకం చేశారు. ఈ నిధులతో మొత్తం 6,787 మందికి ఆర్థికసాయం అందించనున్నారు. కటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం 1,36,240 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించారు. మొత్తం రూ.1,241 కోట్లను విడుదల చేసినసంగతి తెలిసిందే. ఆర్థిక సాయం, వైద్య సాయం, ఎల్ఓసీ కింద వీటిని విడుదల చేశారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. 'షడ్రుచుల సమ్మేళనం, పరవశింపచేసే వసంతకాల ఆగమనం, అన్నింటినీ మించిన ఆనందం, భావి జీవితంపై ఆశ రేకెత్తించే శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికి శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగు తేవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. మీరు, మీ కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, మీ ఆశలు, ఆకాంక్షలు తీరి, జీవన సాఫల్య ప్రయోజనాలు సిద్ధించాలని కోరుకుంటున్నాను. పేదరికం లేని సమ సమాజ నిర్మాణం కోసం మనం తలపెట్టిన పీ4 తో బాటు, వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందరూ అందిపుచ్చుకుని పురోగమించాలి. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' విజయవంతంగా ముందుకు సాగాలి' అని ఆకాంక్షించారు.



# కుమార్తె ఇంటికి వెళ్లడమే అతడి ప్రాణాలు పోయేలా చేసింది.. లారిజానీ మృతిపై షాకింగ్ విషయాలు వెలుగులోకి!



న్యూఢిల్లీ : ఇరాన్ కీలక వ్యూహకర్త, ఆ దేశ అగ్రనేత అలీ లారిజానీ అంతానికి ఒక చిన్నపాటి కుటుంబ పర్యటనే కారణమైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కట్టుదిట్టమైన భద్రత మధ్య రహస్య ప్రదేశాల్లో తలదాచుకుంటున్న లారిజానీ.. తన కుమార్తెను చూసేందుకు టెహ్రాన్ శివార్లలోని ఆమె నివాసానికి వెళ్లిన మరుక్షణమే ఇజ్రాయెల్ క్షిపణులు నిప్పులు కురిపించాయి. ఆయనతో పాటు ఆయన కుమార్తెను కూడా మట్టుబెట్టాయి. అయితే ఈ ఘటన ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద నిఘా వైఫల్యంగా నిలిచిపోగా.. ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఆ దేశం హెచ్చరికలు జారీ చేస్తోంది.మధ్యప్రాచ్య యుద్ధంలో ఇరాన్‌కు మరో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ దేశ అత్యున్నత వ్యూహకర్త, అగ్రశ్రేణి నాయకుడు అలీ లారిజానీ ఇజ్రాయెల్ జరిపిన మెరుపు దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయం అందరికీ తెలిసిందే కాగా.. తాజాగా ఈయన మృతికి సంబంధించిన షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఆయన తన కుమార్తెను చూసేందుకు వెళ్లడమే ఆయన పాలిట శాపంగా మారినట్లు తెలుస్తోంది. టెహ్రాన్ శివార్లలోని తన కుమార్తె నివాసానికి లారిజానీ రహస్యంగా వెళ్లిన సమయంలోనే.. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్ పక్కా సమాచారంతో విరుచుకుపడింది.యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి లారిజానీ అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉండేవారు. శత్రువుల కంటపడకుండా ఉండేందుకు ఆయన నిరంతరం తన నివాసాలను మారుస్తూ రహస్య ప్రదేశాల్లో తల దాచుకునేవారు. అయితే మార్చి 17వ తేదీ రాత్రి ఆయన తన కుమార్తె ఇంటికి వెళ్తున్నట్లు ఇజ్రాయెల్ నిఘా వర్గాలు పసిగట్టాయి. లారిజానీ ఆ భవనంలోకి ప్రవేశించిన కొద్ది నిమిషాల్లోనే ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు క్షిపణి దాడులు చేశాయి. ఈ భీకర దాడిలో ఆ భవనం పూర్తిగా నేలమట్టం కాగా.. లారిజానీతో పాటు ఆయన కుమారుడు మొర్తెజా, కార్యాలయ అధిపతి బయట్ కూడా అక్కడికక్కడే మరణించారు.ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించినప్పటి నుంచి ఆ దేశం తీవ్ర నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ క్లిష్ట సమయంలో లారిజానీ వంటి అనుభవజ్ఞుడైన నేతను కోల్పోవడం ఇరాన్‌కు పెద్ద ఎదురు దెబ్బ. కానీ ఇరాన్ సైన్యం అనుసరిస్తున్న మొజాయిక్ డిఫెన్స్ వ్యూహం వల్ల అగ్రనేతలు ప్రాణాలు కోల్పోయినా.. సైన్యం తన పని తాను చేసుకుంటూ పోతుంది. దీనివల్లే ఇంకా ఇరాన్.. అమెరికా, ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై గట్టిగా దాడులు చేయగల్గుతోంది.

## ప్రతీకారం తీర్చుకుంటామన్న టెహ్రాన్..

తమ దేశ చరిత్రలోనే ఇది అత్యంత ఘోరమైన నిఘా వైఫల్యమని ఇరాన్ అంగీకరించింది. శత్రువుకు తమ అగ్రనేత ఆచూకీ ఎలా చిక్కిందనే అంశంపై అంతర్గత విచారణకు ఆదేశించింది. అదే సమయంలో తమ అగ్రనేత హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని, ఇజ్రాయెల్ దీనికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. అటు ఇజ్రాయెల్ మాత్రం తన లక్ష్యం నెరవేరిందని.. ఇరాన్ లోని ఉగ్రవాద మూలాలను వేటాడతామని స్పష్టం చేసింది.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఏపీలో దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో ఇస్తారు..

## ఈ నెల 25 నుంచి స్లాట్లు బుక్ చేస్కోండి




అమరావతి :: ఏపీ ప్రభుత్వం సదరం స్లాట్ బుకింగ్ ప్రక్రియను ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది. అర్హులైన దివ్యాంగులు తమ స్లాట్‌ను బుక్ చేసుకోవచ్చు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఈ నెల 30వ తేదీ నుండి ఎంపిక చేసిన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.ఈ కొత్త సాఫ్ట్‌వేర్ ద్వారా వైకల్య శాతం ఎంత ఉన్నా ఖచ్చితత్వంతో కూడిన డిజిటల్ సర్టిఫికెట్ జారీ చేస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. వైకల్య నిర్ధారణకు దివ్యాంగులకు ఇచ్చే సదరం సర్టిఫికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే జారీ చేయనున్నారు. దివ్యాంగులకు సంబంధించి ప్రస్తుతం 13 రకాల వైకల్యం/జబ్బులకు డిజిటల్ విధానంలో సర్టిఫికెట్లు ఇస్తున్నారు. అయితే తలసేమియా, సికిల్‌సెల్ అనీమియాకు, హీమోఫిలియా మాత్రం సదరం సర్టిఫికెట్‌ను మాన్యువల్‌గా జారీ చేస్తారు.మరో ఆరు ధ్రువీకరణ పత్రాలను (స్పీచ్ అండ్ లాంగ్వేజ్, ఆటిజం, స్పెక్ట్రమ్ మల్టిపుల్ డిజెబులిటీ, స్పెసిఫిక్ లెర్నింగ్,యాసిడ్‌దాడి బాధితులు) జారీ చేసేందుకు వైద్యపరీక్షలు నిర్వహిస్తారు.. అర్హత సాధించిన వారికి మాత్రమే ఆన్‌లైన్ ద్వారా సదరం సర్టిఫికెట్లు జారీ చేయనున్నారు.సదరం సర్టిఫికెట్లు జారీ చేసేందుకు అవసరమైన స్లాట్ బుకింగ్స్ ఈ నెల 25 నుంచి ప్రారంభించనున్నారు. అనంతరం మార్చి 30 నుంచి ఎంపికచేసిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యపరీక్షలు నిర్వహిస్తారు. ఏపీ ప్రభుత్వం దివ్యాంగ శక్తి పేరుతో పథకం ప్రారంభించింది. ఈ మేరకు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణించే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. అందుకే దివ్యాంగులు వైద్య పరీక్షలు, సదరం సర్టిఫికెట్ల జారీ సమయంలో రాకపోకలకు వెసులుబాటు దక్కనుంది. సదరం సర్టిఫికెట్ ద్వారా 40శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ప్రభుత్వం పింఛన్ మంజూరు చేస్తోంది. సదరం సర్టిఫికెట్‌ను ఇకపై డిజిటల్ విధానంలో పారదర్శకంగా నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ వెబ్‌సైట్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. జ్ఞానభూమికి స్కోచ్ అవార్డు ఇచ్చారు. ఈ జ్ఞానభూమి పోర్టల్ ద్వారా విద్యార్థులకు వివిధ రకాల సేవల్ని అందిస్తోంది. ఇలా విద్యార్థులకు రియల్‌టైంలో అందించినందుకుగాను ఈ స్కోచ్ అవార్డు దక్కింది. ఢిల్లీలో ఈ నెల 28న జరిగే కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేయనున్నారు. జ్ఞానభూమికి స్కోచ్ అవార్డు దక్కడంపై అధికారులను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అభినందించారు. మరోవైపు ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ అడ్మిషన్లకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా అడ్మిషన్లు ఇస్తారు. మే 3న మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. మే 6న ధ్రువపత్రాల పరిశీలిస్తారు.

# ఏపీ నిరుద్యోగ యువతకు ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్..

## 10,060 ఉద్యోగాల భర్తీ, శాఖలవారీగా పోస్టులివే




అమరావతి :ఏపీ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన మరో హామీని నెరవేర్చింది. ఎట్టకేలకు ఉదగాది కానుకగా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. మొత్తం 10060 ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ జాబ్ క్యాలెండర్‌పై ట్వీట్ చేశారు. ఇచ్చిన హామీని నెరవేర్చామని.. ఇకపై ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఉంటుందని ప్రకటించారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉగాది సందర్భంగా కానుకను ప్రకటించింది. యువత ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న జాబ్ క్యాలెండర్ విడుదలైంది. ఏపీ మంత్రి నారా లోకేష్ జాబ్ క్యాలెండర్‌ను విడుదలు చేస్తూ ట్వీట్ చేశారు. మొత్తం 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదలైంది. ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని.. ప్రజా ప్రభుత్వం యువగళం హామీని నెరవేర్చిందన్నారు మంత్రి లోకేష్. ఇకపై ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఉంటుందని చెప్పారు.ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ వివరాలు ఇలా ఉన్నాయి. మే 15న ఉన్నత విద్యాశాఖలో 1,500 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఆగస్టు 15న గ్రూప్-1లో 91 పోస్టులకు, హోంశాఖలో 2,778 పోస్టులకు, ఇతర శాఖల్లో 928 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 15న 750 గ్రూప్-2 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 15న 503 ఏఈఈ, 506 ఇతరత్రా పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. అక్టోబర్ 15న పాఠశాల, ఇంటర్ విద్యకు చెందిన 3,004 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.' ఆంధ్రప్రదేశ్ యువతకు ఉగాది కానుకగా ఉద్యోగాల పండగ ప్రకటిస్తున్నాం. యువగళం పాదయాత్రలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నేను ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం నెరవేర్చడం చాలా సంతోషంగా ఉంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఏ తేదీన వస్తాయో, ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తామో ప్రకటిస్తూ జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. అలాగే నిర్దేశిత సమయంలోనే పరీక్షలు నిర్వహించి ప్రకటించిన అన్ని పోస్టులు భర్తీ చేస్తాం. సిలబస్ కూడా ముందుగానే ప్రకటిస్తాము. ఉద్యోగార్థులందరూ నైపుణ్యం పోర్టల్ నందు వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోని అలర్ట్స్ పొందవచ్చు. ఇక ప్రతీ ఏటా ఉగాదికి ఉద్యోగాల ప్రకటన పండగ ఉంటుంది. నా మాట నేను నిలబెట్టుకున్నాను. ప్రజా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది. ఇక మీరు పోటీపరీక్షలకు సిద్ధం అవ్వండి.. ఉద్యోగార్థులు అందరికీ ఉగాది శుభాకాంక్షలు' అంటూ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.


# దేశంలోనే తొలిసారి తిరుమలలో మాత్రమే..



అమరావతి :తిరుమలలో అత్యాధునిక ఖీూూ× ల్యాబ్ అందుబాటులోకి రాబోతోంది. తిరుమలలో లడ్డూ ప్రసాదాలు, ముడి సరుకుల్లో కల్తీకి అవకాశం లేకుండా ఈ ల్యాబ్ ఏర్పాటు చేశారు. కేంద్రం సహకారంతో ఖీూూ× ల్యాబ్ ఏర్పాటు చేశారు. అత్యాధునిక పరికరాలతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. 3 కోట్లతో ఈ-నోస్, ఈ-టంగ్ పరికరాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 21న ల్యాబ్‌ను చంద్రబాబు ప్రారంభించనున్నారు.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం రేపింది. ఇకపై కల్తీకి అవకాశం లేకుండా.. శ్రీవారి లడ్డూ, అన్నప్రసాదాల స్వచ్ఛతను కాపాడేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్‌ను ఏర్పాటు చేసింది. ముడిసరకుల్లో ఏమాత్రం కల్తీ జరిగినా ఇట్టే పసిగట్టేలా ల్యాబ్‌ను సిద్ధం చేశారు. దేశంలోనే తొలిసారి తిరుమలలో మాత్రమే అత్యాధునిక సాంకేతికత, ప్రమాణాలతో ఈ ల్యాబ్‌ను రెడీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ నెల 21న ల్యాబ్‌ను ప్రారంభిస్తారు. కేంద్రం నిధులతో టీటీడీ, ఏపీ ఫుడ్ సేఫ్టీ కమిషనర్‌లు కలిసి ఈ ల్యాబ్‌ను రెడీ చేశారు.తిరుమలలో ఈ ల్యాబ్‌ను ఏకంగా 12వేల చ.అ.విస్తీర్ణంలో నిర్మాణం చేశారు. ఈ ల్యాబ్ ఏర్పాటుకు రూ.19.75 కోట్లు ఖర్చు చేయగా.. ఇక జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కోసం మరో రూ.60 లక్షలు ఖర్చయ్యాయి. ఈ అత్యాధునిక ల్యాబ్‌లో ఉన్న పరికరాలతో అత్యంత సూక్ష్మమైన కల్తీని కూడా పట్టేయొచ్చు. ఈ ల్యాబ్‌లో నెయ్యి, పాలు, నూనెల్లో కల్తీకి చెక్ పెట్టొచ్చు. అంతేకాదు తాగునీటిలో క్లోరైడ్, సల్ఫేట్, మెగ్నీషియం శాతాన్ని కూడా తెలుసుకోవచ్చు. ఎల్సీఎంఎస్, ఐసీపీ-ఎంఎస్, బాంబ్ కెలోరీమీటర్, అటామిక్ ఎబ్జార్షన్ స్పెక్ట్రోమీటర్ (ఏఏఎస్), ఫ్లేమ్ ఫొటోమీటర్ వంటివి కూడా ల్యాబ్‌లో అందుబాటులో ఉన్నాయి. ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్ కూడా ఉంది.ఈ ల్యాబ్‌లో 3 కోట్లతో ఈ-నోస్, ఈ-టంగ్ కూడా త్వరలో అందుబాటులోకి రానున్నాయి. టీటీడీ రిక్వెస్ట్‌తో తితిదే ఈ ల్యాబ్‌లోకి ఈ-నోస్ , ఈ-టంగ్‌లు మరో రెండు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. కేంద్రం వీటి కోసం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఈ పరికరం ద్వారా శాంపిల్ ఫీడ్ చేస్తే చాలు వాసన, రుచి ఆధారంగా నెయ్యి స్వచ్ఛమైనదా కాదా, కల్తీదా, చెడువాసన వస్తోందా తెలిసిపోతుంది. ఈ ల్యాబ్‌ను కేవలం 9 నెలల రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఈ ల్యాబ్‌లో రసాయన, మైక్రోబయాలజీ విభాగాలు ఉన్నాయి. ప్రసాదాల నమూనాలను పరీక్షల కోసం బయటి ల్యాబ్‌లకు పంపాల్సిన అవసరం లేదు.

# ఏపీలో కార్మికుల పిల్లల పెళ్లికి రూ.40వేలు, ప్రసూతికి రూ.20వేలు.. దరఖాస్తు చేస్కోండి

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో నిలిపివేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా నాలుగు పథకాలను పునరుద్ధరించింది. గతంలో ఉన్న మ్యాన్యువల్ విధానాన్ని రద్దు చేసి, పూర్తిగా ఏపీ సేవా పోర్టల్ ద్వారా డిజిటల్ పద్ధతిలో దరఖాస్తులను స్వీకరిస్తారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఏపీ ప్రభుత్వం భవన, ఇతర నిర్మాణ కార్మికులకు శుభవార్త చెప్పింది. గత ఐదేళ్లు నిలిచిపోయిన పథకాలను మళ్లీ పునరుద్ధరించింది.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 1 నుంచి పథకాలను అమల్లోకి తీసుకొచ్చినట్లుగా తెలిపారు. కార్మికుల కుటుంబాలకు పెళ్లి కానుక, ప్రసూతి ప్రయోజనం, సహజ మరణం, అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తారు. కార్మికులు ఈ పథకానికి సంబంధించి.. ఏపీ సేవ పోర్టల్‌లో గ్రామ డిజిటల్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్, డెవలప్‌మెంట్ సెక్రటరీ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు. ఏపీ సేవ పోర్టల్‌లో బోర్డు కార్యదర్శి మంజూరు ఉత్తర్వులను అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు శాఖకు పేమెంట్ జనరేషన్ ఆప్షన్ ద్వారా వివరాలు చేరతాయి. డీబీటీ ద్వారా అర్హుల జాబితాలకు నేరుగా డబ్బులు జమ చేస్తారు.భవన నిర్మాణ, ఇతర కార్మికుల కుటుంబాల్లో అమ్మాయిలు ఉంటే.. వారికి వివాహ కానుక పథకం కింద రూ.40 వేలు సాయం అందిస్తారు. కార్మికుల ఇద్దరు కుమార్తెలకు ఈ పథకం వర్తిస్తుంది. అలాగే ప్రసవం సమయంలో గరిష్ఠంగా రూ.20 వేల చొప్పున సాయం అందిస్తారు. రెండు ప్రసవాల వరకు రూ.20వేల సాయం చేయనుంది ప్రభుత్వం. మహిళా కార్మికులతో పాటుగా, కార్మికుల భార్యలు, వారి కుమార్తెలుకు ఈ ప్రసూతి సాయం అందుతుంది. కార్మికులు రిజిస్ట్రేషన్ చేసుకున్న ఏడాది తర్వాత జరిగే ప్రసవాలకు ఈ పథకం వర్తిస్తుంది. అయితే ప్రసవం తర్వాత ఆరు నెలలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.అలాగే కార్మికులు సహజంగా మరణిస్తే రూ.60వేలు ఆర్థిక సాయం చేస్తారు. ఈ సాయాన్ని నామిని లేదా కుటుంబ సభ్యుల్లో ఒకరి బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా డబ్బులు జమ చేస్తారు. అది కూడా కార్మికులు మరణించిన ఏడాదిలోపు దరఖాస్తు చేసుకుంటే ఆర్థిక సాయం అందిస్తారు. కార్మికుడిది సహజ మరణం అయితే అంత్యక్రియల కోసం రూ.20 వేలు సాయం చేస్తారు.. మృతదేహం తరలించేందుకు కిలోమీటరుకు రూ.20 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది. 2014-2019 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం కార్మికుల కోసం పథకాలను అమలు చేసింది. గత ఐదేళ్లు ఈ పథకాలు అమలు చేయలేదు.. మళ్లీ కూటమి ప్రభుత్వం అమలుకు ఉత్తర్వులు జారీ చేసింది.



# దేవాన్ష్ బర్త్ డే.. తిరుమల శ్రీవారికి చంద్రబాబు కుటుంబం భారీ విరాళం



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. చంద్రబాబు కుటుంబ సమేతంగా శుక్రవారం తిరుమలకు వెళతారు.. శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. దేవాన్ష్ బర్త్ డే సందర్భంగా ప్రతి ఏటా శ్రీవారిని దర్శించుకుని.. ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు రూ.44 లక్షలు విరాళంగా ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. చంద్రబాబు కుటుంబం స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించడం కూడా ఆనవాయితీగా వస్తోంది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. మనవడు నారా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా.. వేంకటేశ్వరస్వామి ఆశీస్సుల కోసం ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా శుక్రవారం తిరుమలకు చేరుకుంటారు. శనివారం (మార్చి 21న) దేవాన్ష్ పుట్టినరోజు కావడంతో.. ఆ రోజు ఉదయం చంద్రబాబు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణిలతో కలిసి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తారు.నారా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే టీటీడీకి రూ.44 లక్షల విరాళాన్ని అందజేశారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో దేవాన్ష్ పేరుతో అన్నప్రసాదాలు అందించనున్నారు. ఆ తర్వాత తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుడతారు. అనంతరం తిరుమల అభివృద్ధిపై అధికారులతో ముఖ్యమంత్రి సమావేశం అవుతారని తెలుస్తోంది.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. నారా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏటా తిరుమల శ్రీవారి పేరుతో నడుస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.44 లక్షలు విరాళం అందిస్తున్నారు.. ఈ ఏడాది కూడా రూ.44 లక్షలు అందజేశారు.మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా కూడా టీటీడీకి భారీ విరాళం అందింది. జనవరి 23న మంత్రి లోకేష్ పుట్టిన రోజు నాడు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ ఒక్క రోజు అన్న ప్రసాద వితరణకు టీటీడీకి రూ.44 లక్షల విరాళాన్ని ఎస్వీ అన్నదాన ట్రస్ట్‌కు అందజేశారు. సాధారణంగా ఎవరిదైనా పుట్టిన రోజు ఉంటే.. వారి పేరుతో తిరుమల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు టీటీడీ ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళంగా ఇవ్వొచ్చు. ఒకరోజుకు గాను రూ.44 లక్షలు ఖర్చు అవుతుంది. ఇలా చాలామంది గతంలో ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళం ఇచ్చారు. రూ.44 లక్షలనే కాదు.. భక్తులు తమకు తోచిన విధంగా అన్నప్రసాదం కోసం విరాళంగా అందించే అవకాశాన్ని కల్పించింది టీటీడీ.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# కవిత కొత్త రాజకీయ పార్టీ.. పేరు ఇదే, నమోదు ప్రక్రియ కోసం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: కల్వకుంట్ల కవిత తన నూతన రాజకీయ పార్టీకి 'తెలంగాణ ప్రజా జాగృతి' అనే పేరును ఖరారు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. దరఖాస్తులో లోపాలున్నట్లు ఈసీ వెల్లడించింది. కాగా, కొత్త పార్టీతో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడేందుకు కవిత సిద్ధమవుతున్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ పెట్టేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. తాజాగా పార్టీ పేరు దాదాపుగా ఖరారైంది. "తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో నూతన రాజకీయ పార్టీ నమోదు కోసం కవిత కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జనవరి 23నే ఆమె దరఖాస్తు చేసుకున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29ఎ కింద పొలిటికల్ పార్టీ నమోదు కోసం చేసిన తన దరఖాస్తును కేంద్ర ఎన్నికల సంఘం వేగంగా పరిశీలించి నిర్ణయం వెలువరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.అయితే పార్టీ కోసం ఇచ్చిన అప్లికేషన్‌లో చాలా లోపాలున్నాయంటూ ఆమెకు ఫిబ్రవరి 23నే సమాచారం పంపించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది ఫిబ్రవరి 27న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టుకు తెలిపారు. ఆ రోజు కవిత తరఫు ముఖ్య న్యాయవాది హాస్పిటల్‌లో ఉన్నందున విచారణను వాయిదా వేయాలని కోరడంతో ఈ కేసును మార్చి 19కి వాయిదా పడింది. కాగా, అన్ని అడ్డకులు తొలిగితే కవిత తెలంగాణ ప్రజా జాగృతి పేరుతో పార్టీని పెట్టనున్నారు.గతేడాది బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు తర్వాత తనకు పార్టీ నుంచి మద్దతు లభించలేదని.. కేసీఆర్ చుట్టు దెయ్యాలు ఉన్నాయని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తర్వాత ఆమె ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్న కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసారు. దీంతో ఆమె తన ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేసి.. తెలంగాణ జాగృతి పేరుతో ప్రజలతో మమేకం అవుతున్నారు. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శలు చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారు.త్వరలోనే కొత్త పొలిటికల్ పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉగాది నాటికి పార్టీ పేరు ప్రకటిస్తానని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవటంతో ఇంకా పేరు ప్రకటించలేదు. తాజాగా ఢిల్లీ హైకోర్టు పిటిషన్‌తో పార్టీ పేరు తెరపైకి వచ్చింది. ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇస్తే తెలంగాణ ప్రజా జాగృతి పేరుతో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు కవిత సిద్ధమవుతున్నారు. ఏనాటికైనా తాను తెలంగాణకు సీఎం అవుతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## 'వందేమాతరం పాడాల్సిందే.. లేదంటే లోపలేస్తాం': కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. దేశంలో ఉండేవారు వందేమాతరం పాడాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే లోపలేస్తామంటూ ఎంఐఎం ఎమ్మెల్యేలను ఉద్దేశించి వార్నింగ్ ఇచ్చారు. రైతు భరోసా వాయిదాలు, మూసీ నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడమే కాకుండా, కాంగ్రెస్ అంతర్గత విభేదాలు, నిధుల మళ్లింపుపై ఆరోపణలు చేశారు.అసెంబ్లీలో వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు బయటకు వెళ్ళిపోవటాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా తప్పుబట్టారు. ఈ దేశంలో ఉండేవారు ఎవరైనా వందేమాతరం పాడాల్సిందేనని అన్నారు. తాము అధికారంలోకి వస్తే దీనిని తప్పనిసరి చేస్తామని.. అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. అసెంబ్లీలో ఎంఐఎం ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై నిప్పులు చెరిగారు.ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన 'తొక్కుకుంట వచ్చిన' అనే వ్యాఖ్యలపైనా స్పందించారు. కాంగ్రెస్ పార్టీలోని ఓ సీనియర్ నాయకుడిని ఉద్దేశించి రేవంత్ ఈ కామెంట్స్ చేశారన్నారు. కాంగ్రెస్‌లోని ఒక కీలక నేత రహస్యంగా మరో పార్టీతో సమావేశమైన నేపథ్యంలోనే సీఎం ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. అలాగే, కేరళ ఎన్నికల ఖర్చుల కోసం తెలంగాణ నుంచి నిధులు తరలుతున్నాయని ఆరోపించారు. ఆ బాధ్యతలను రాహుల్ రేవంత్ రెడ్డికి అప్పగించారన్నారు.రైతు సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వానిది ద్వంద్వ నీతి అని బండి సంజయ్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు కూలీలకు, కౌలు రైతులకు సాయం ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు. ఈ నెల 22న ఇస్తామన్న రైతు భరోసా సహా, పెండింగ్‌లో ఉన్న 5 వాయిదాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక మూసీ నది ప్రక్షాళనపై మాట్లాడుతూ.. గుజరాత్‌లో సబర్మతి నదిని అభివృద్ధి చేసినట్లు ఇక్కడ కూడా చేయాలని, అయితే బుల్డోజర్లతో పేదల ఇళ్లను కూల్చివేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బాధితులకు తగిన పరిహారం చెల్లించిన తర్వాతే ముందడుగు వేయాలని సూచించారు.పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ నిర్ణయం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, శాసనసభ, స్పీకర్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయిందని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం నేతల ఓటు బ్యాంకు రాజకీయాలకు సీఎం, స్పీకర్ తలొగ్గుతున్నారని విమర్శించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎంఐఎం అరాచకాలను ఎండగడతామని, అసదుద్దీన్ ఓవైసీ నడిపే విద్యా సంస్థల్లోనే ఉగ్రవాద మూలాలు ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ బంధువులందరికీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి కష్టాలు తొలిగిపోయి సుఖశాంతులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉగాది పంచాంగం.. ఆ శాఖ మంత్రికి చిక్కులు తప్పవట

హైదరాబాద్ : రవీంద్ర భారతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సిద్ధాంతి బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి పంచాంగ శ్రవణం చేస్తూ.. 'పరాభవ' నామ సంవత్సరంలో ధర్మాత్ములకు విజయం వరిస్తుందని తెలిపారు. ఈ ఏడాది వ్యవసాయం, సంక్షేమం బాగుంటుందని, అయితే ఆర్థిక నిర్వహణలో ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రియల్ ఎస్టేట్ పుంజుకుంటుందని, పాలకులు సమన్వయంతో ఉండాలని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి సహా పలువురు ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పండితులు బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. పరాభవ నామ సంవత్సరం పేరు వినగానే భయపడాల్సిన పని లేదని అధర్మాత్ములకు పరాభవం.. నీతిగా ఉండే ధర్మాత్ములకు ప్రాభవమే పరాభవన నామసంవత్సరమని అన్నారు.నఈ ఏడాది పరిపాలనలో ప్రజా సంక్షేమం, భూమి, వ్యవసాయం మొదలైన అంశాల్లో ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు.గ్రామీణాభివృద్ధి, వ్యవసాయరంగం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త జాగ్రత్త పడాల్సి ఉంటుందని ఈ ఏడాది ఆర్థిక శాఖను చూసే మంత్రికి చిక్కు ఉందన్నారు. ఆర్థక విషయాల్లో కఠిన నిర్ణయాలు ఉంటేనే పరిపాలన సవ్యంగా ఉంటుందన్నారు. లేకుంటే ఆర్థికంగా ఇబ్బందులు తప్పవని శాస్త్రం చెబుతోందని అన్నారు. ఆరోగ్యశాఖలో కొంత అద్భుతమైన ప్రక్షాళన జరుగుతుందన్నారు. ప్రజావైద్యం కోసం మంత్రులంతా కంకణం కట్టుకుంటారని.. ఒప్పందాలు, ఇతర రాష్ట్రాలతో నీటి పంపకాల వ్యవహారాల్లో జాగ్రత్తగా అడుగులు వేయాల్సి వస్తుందని చెప్పారు.'ఈ పరాభవనామ సంవత్సరం ఆధిపత్యం కోసం పోరాటాలు జరుగుతాయి. పరిపాలనలో రాజుకు మంత్రులకు మధ్య పోరాటాలు ఉంటాయి. ఆధిపత్యాన్ని కోరుకునే వారు ఎక్కువవుతారు. కానీ ధర్మంగా ఉన్నవారు కచ్చితంగా నిలబడి విజయం సాధిస్తారు. ఈ ఏడాది నదులు పుష్కలంగా ప్రవహిస్తూ తెలంగాణను వ్యవసాయ తల్లిగా మార్చి అందరికి కడుపునిండా అన్నం పెట్టి రైతులందరికీ ఆనందం పంచే సంవత్సరంగా ఉండబోతుంది. ఈ ఏడాది గురువే రాజుగా ఉన్నారు కాబట్టి ఎప్పుడు మంచిగా ఆలోచించే వారు, మంచి చేయడానికి కంకణం కట్టుకోవడం, నిరంతరం ధర్మాన్ని కాపాడటానికి అస్మదీయులను సైతం పక్కన పట్టి ధర్మనిరంకుశత్వం ఉంటే రాజుకు ఈ సంవత్సరం తిరుగు లేదు.ఈ ఏడాది నొసట చిరునవ్వులు ఉంటే లోపల అంతా వేరే రకంగా ఉంటుంది. అందువల్ల పాలకుల మధ్య నిత్యం సయోధ్య పెట్టుకోవాల్సి ఉంటుంది. ఇదే నోటిపై కనిపించే చిరునవ్వులను చూసి ఉప్పొంగిపోవద్దు. లోపల చూసి ఆలోచన చేయాలి. ఈ ఏడాది పాడి పంటలు బాగున్నాయి. వర్షాలు బాగున్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం మెరుగుపడబోతోంది. రుణాలు చేసి భూములు కొనుగోవద్దు. ఖర్చులు అదుపులో పెట్టుకున్న వారికే ఈ సంవత్సంరం బాగుటుంది. ఇక ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. 50 డిగ్రీలు అనేది సాధారణం అయిపోతుంది.' అని పంచాంగ శ్రవణంలో వెల్లడించారు.

## పెంపుడు పిల్లి మరణం తట్టుకోలేక.. పురుగుల మందు తాగి డిగ్రీ యువతి ఆత్మహత్య

హైదరాబాద్: ఇంట్లో ఇష్టంగా పెంచుకుంటున్న పిల్లి చనిపోయింది. అయితే దాన్ని ప్రేమగా చూసుకున్న యువతి తట్టుకోలేకపోయింది. ఆ పిల్లి లేకపోవడంతో ఇంట్లో ఏదో వెలితిగా ఉందని భావించింది. తీవ్ర మనస్తాపానికి గురైన ఆ యువతి.. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. అది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు తేల్చారు. దీంతో ఆ కుటుంబంలో మరో విషాదం చోటు చేసుకుంది.పెంపుడు జంతువులను చాలా మంది ఇళ్లల్లో పెంచుకుంటూ ఉంటారు. సాధారణంగా కుక్కలు, పిల్లలు, కొన్ని పక్షులను చాలా మంది ఇళ్లకు తెచ్చుకుని వాటిని సాకుతూ ఉంటారు. కేవలం వాటిని పెంపుడు జంతువులుగా మాత్రమే కాకుండా.. ఇంట్లో సొంత మనిషిగా వాటిని చూసుకుంటూ ఉంటారు. ఇంకా చెప్పాలంటే మనుషుల కంటే ఎక్కువ ప్రేమను వాటిపై చూపిస్తూ ఉంటారు. వాటి ఆహారం, ఇతర సౌకర్యాల కోసం నెలకు వేలకు వేల రూపాయలు ఖర్చు చేస్తూ ఉంటారు. ఇక ఎక్కడికి వెళ్లినా ఆ పెంపుడు జంతువులను కూడా తీసుకెళ్తూ ఉంటారు. ఎవరైనా వాటిని ఏమైనా అంటే చాలు.. తమను అన్నంతలా ఫీల్ అయిపోతూ ఉంటారు.ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ఓ విషాద ఘటన జరిగింది. పెంపుడు పిల్లి మరణాన్ని తట్టుకోలేని ఓ డిగ్రీ యువతి బలవన్మరణానికి పాల్పడింది. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బడంగ్ పేట్ వెంకటాద్రి నివాస్‌లో హిమబిందు అనే 20 ఏళ్ల యువతి నివసిస్తోంది. ఆమె ప్రస్తుతం డిగ్రీ చదువుతోంది. అయితే గత 2 ఏళ్లుగా హిమబిందు తన ఇంట్లో ఒక పిల్లిని పెంచుకుంటోంది. చాలా ఇష్టంగా, ప్రేమగా ఆ పిల్లిని హిమబిందు చూసుకునేది. దీంతో వారిద్దరి మధ్య మంచి బంధం ఏర్పడింది.ఈ క్రమంలోనే ఇటీవలె ఆ పెంపుడు పిల్లి చనిపోయింది. ఆ పిల్లి మృతి చెందడాన్ని తట్టుకోలేని హిమబిందు.. ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. అయితే అది గమనించిన హిమబిందు కుటుంబ సభ్యులు.. వెంటనే ఆమెను దగ్గర్లో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలోనే హిమబిందును పరిశీలించిన డాక్టర్లు.. ఆమె



చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఈ విషయం కాస్తా మీర్‌పేట్ పోలీసులకు తెలియడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. హిమబిందు మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.అయితే ఈ విషయం కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు నెటిజన్లు.. హిమబిందు తీరును తీవ్రంగా తప్పుపడుతున్నారు. అవి జంతువులు అని.. ఎంత ప్రేమ ఉన్నా.. ఏదో ఒక రోజు అవి చనిపోవాల్సిందేనని పేర్కొంటున్నారు. ఒకటి చనిపోతే ఇంకో పిల్లిని తీసుకువచ్చి పెంచుకోవచ్చు కానీ.. ఇలా ప్రాణాలు తీసుకోవడం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. మరికొందరు నెటిజన్లు మాత్రం.. అవి కేవలం జంతువులే కానీ.. ఒకసారి వాటితో బంధం ఏర్పడితే మనుషుల కంటే ఎక్కువగా ప్రేమిస్తామని చెబుతున్నారు. కానీ ఆమె పిల్లి కోసం చనిపోవడం మాత్రం సరికాదని కామెంట్లు చేస్తున్నారు.

## ఏపీలో టిడ్కో ఇళ్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం.. డబ్బులు మొత్తం వెనక్కివ్వాలని చంద్రబాబు ఆదేశాలు



అమరావతి :ఏపీలో గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లకు డబ్బులు చెల్లించినా ఫ్లాట్ల కేటాయించని వారికి ఊరట దక్కింది. వీరందరికి డబ్బులు వెనక్కివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మొత్తం 83,865 మంది దరఖాస్తుదారులకు రూ.174 కోట్లు వెనక్కివ్వాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో 1,00,875 టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని.. త్వరలోనే లబ్ధిదారులకు అందించి, గృహప్రవేశాలు చేసేలా ఏర్పాట్లు చేయాలని కూడా సూచించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు టిడ్కో ఇళ్లకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వ హయాంలో చాలామంది టిడ్కో ఇళ్లకు డబ్బులు చెల్లించారు. అయినా సరే ఫ్లాట్లు కేటాయింపులు జరగని వారికి వాళ్ల దరఖాస్తు సొమ్ము తిరిగి చెల్లించాలని అధికారుల్ని చంద్రబాబు ఆదేశించారు. ఇలా ఫ్లాట్లు కేటాయించనివారు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 83,865 మంది దరఖాస్తుదారులు ఉన్నారన్నారు. వీరందరికి మొత్తం రూ.174 కోట్లు వెనక్కి ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్షకుపైగా టిడ్కో ఇళ్లనిర్మాణం పూర్తయ్యిందని.. లబ్ధిదారులకు ఇళ్లు అందజేసి, వారితో త్వరలో గృహప్రవేశాలు చేయించాలని.. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో అధికారులకు సూచించారు.రాష్ట్రంలో ప్రతి ఇంటికి క్యూఆర్ కోడ్‌తో ఉన్న డిజిటల్ డోర్ నంబర్లు త్వరగా కేటాయించాలని.. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా ఆస్తి పన్ను నుంచి అన్ని వివరాలు లింక్ చేయాలని సూచించారు. గ్రామాలు, నగరాలు, పట్టణాల్లో తాగునీరు కలుషితం కాకుండా వాటర్ క్వాలిటీ మానిటరింగ్ ఉండాలన్నారు. సురక్షితమైన తాగు నీరు కోసంస్మార్ట్ వాటర్ పైప్‌లైన్ గ్రిడ్ ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. 100 రోజుల ప్రణాళికతో పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, మరమ్మతుల పనులు చేపట్టాలన్నారు. విశాఖపట్నాన్ని బీచ్ సిటీగా, విజయవాడ- అమరావతిని కెనాల్సిటీలుగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అంతేకాదు రాష్ట్రంలో మున్సిపల్ షాపుల అద్దెల్ని మూడేళ్లకొకసారి 33శాతం వద్దని సూచించారు. అంతేకాదు గోదావరి పుష్కరాలకు సంబంధించి అఖండ గోదావరి ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో త్వరలోనే మరో 70 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని సూచించారు చంద్రబాబు. అమరావతిలో గాలి నాణ్యత పెంచడంపై దృష్టి పెట్టాలని.. అమరావతిలో పూర్తయిన ఎమ్మెల్యేల క్వార్టర్లు నెలాఖరులో పరిశీలిస్తానన్నారు. పురమిత్ర యాప్‌ను ఏకంగా 17లక్షల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అధికారులు వివరించారు. పురమిత్ర యాప్ ద్వారా 92వేల ఫిర్యాదులు రాగా.. వాటిని పరిష్కరిస్తామన్నారు. ఎక్కడైనా ఎక్కువ ఫిర్యాదులు వస్తే.. ఆ ప్రాంతాన్ని హాట్‌స్పాట్‌గా గుర్తించి స్థానిక అధికారులు పరిష్కరించేలా చూడాలన్నారు చంద్రబాబు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 ను కార్యక్రమంలా కాకుండా ఉద్యమ స్థాయికి తీసుకెళ్లాలన్నారు సీఎం. 'రాష్ట్రంలోని పేదలకు చేయూత ఇచ్చేలా చేపట్టిన ఈ విశిష్ట కార్యక్రమానికి మార్చి 30 తేదీ నాటికి ఏడాది పూర్తి కావొస్తుండటంతో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలి. తొలి ఏడాదిలో ఇప్పటి వరకూ 2.5 లక్షల మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపాము, బంగారు కుటుంబాలకు చేయూతను ఇవ్వటంలో ఆదర్శంగా నిలిచిన మార్గదర్శులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వాలి' అని సూచించారు చంద్రబాబు.

## ఏపీలో ఇంటర్ విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటన.. కాకపోతే ఏప్రిల్ 1 నుంచి కాలేజీ రీ ఓపెన్, క్లాస్‌లు

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. , కాలేజీలు అనుసరించాల్సిన ముఖ్యమైన తేదీలను ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి సెకండియర్ విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తారు. ఏప్రిల్ 23 వరకు తరగతులు కొనసాగుతాయి. ఆ తర్వాత ఏప్రిల్ 24 నుంచి మే 31 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఇస్తారు.ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ కాలేజీలకు సంబంధించి వేసవి సెలవులపై క్లారిటీ వచ్చింది. ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్షలు రాసి సెకండియర్‌లోకి అడుగుపెట్టే విద్యార్థులకు ముఖ్య గమనిక. ఏప్రిల్ ఒకటో తేదీన జూనియర్ కాలేజీలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్మీడియట్ విద్యా మండలి 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అకడమిక్ కేలండర్‌ను విడుదల చేసింది. జూనియర్ కాలేజీల్లో ఏప్రిల్ ఒకటి నుంచి 23 వరకు క్లాస్‌లు నిర్వహిస్తారు. ఏప్రిల్ 24 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు ప్రకటించారు.2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం 232 రోజులు జూనియర్ కాలేజీలు పని చేయనున్నాయి. ప్రైవేట్ జూనియర్ కాలేజీలు విద్యార్థుల ప్రవేశాలకు సంబంధించి కొన్ని నిబంధనలు పాటించాలని.. పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత, ర్యాంకుల గ్యారెంటీపై ప్రచారం చేయకూడదని ఇంటర్ బోర్డు హెచ్చరించింది. ఇలా చేయడం చట్ట విరుద్ధమని, కాలేజీల మధ్య అనారోగ్యకరమైన పోటీని సృష్టించేలా ఉండాలన్నారు. ముఖ్యంగా జూనియర్ కాలేజీలు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో ప్రకటనలు, హోర్డింగ్‌లు, కరపత్రాల పంపిణీ, గోడలపై రాతలు వంటివి చేయకూడదన్నారు. ఏపీలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి.. ఇంటర్మీడియట్‌లో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశపెట్టి, సీబీఎస్ఈ విధానాన్ని తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. అందుకే ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షల తర్వాత ఏప్రిల్‌లో తరగతులు నిర్వహించి, ఆ తర్వాత వేసవి సెలవులు ఇచ్చేలా విద్యా ఇంటర్ బోర్డు ప్లాన్ చేసింది.2026-27 విద్యా సంవత్సరంలో అకడమిక్ కేలండర్ వివరాలు ఇలా ఉన్నాయి. జూనియర్ కాలేజీలు వేసవి సెలవుల అనంతరం జూన్ 1న పునఃప్రారంభం అవుతాయి. అక్టోబరు 5 నుంచి 9 వరకు క్వార్టర్లీ




పరీక్షలు నిర్వహిస్తారు. దసరా సెలవులు అక్టోబరు 10 నుంచి 20 వరకు ఉంటయి. హాఫ్ ఇయర్లీ పరీక్షలు నవంబరు 25 నుంచి 30 వరకు జరుగుతాయి. జనవరి 9 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి. జవనిరి 19 నుంచి 23 వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఫిబ్రవరిలో ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలుఉంటాయి. ఫిబ్రవరి లేదా మార్చిలో థియరీ పబ్లిక్ పరీక్షలు ఉంటాయి. 2026-27 విద్యా సంవత్సరంలో చివరి వర్కింగ్ డే మార్చి 18గా నిర్ణయించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665








# అనుష్క హీరోయిన్ కాదు..విలన్ గానా?



తెలుగు చిత్ర పరిశ్రమలో జేజమ్మగా, అరుంధతిగా తనకంటూ ఓ ప్రత్యేక సామ్రాజ్యాన్ని సృష్టించుకున్న స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి. హీరోయిన్ గా ఎంత ఫేమస్ అయిందో? అంతకు మించి లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ అంతే ఫేమస్ అయింది. సాధారణంగా ఆమె నుండి ప్రేక్షకులు ఆశించేది ధీరవనిత పాత్ర? లేదా ప్రాధాన్యత ఉన్న హీరోయిన్ పాత్ర మాత్రమే. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం అమ్మడు కెరీర్‌లోనే అత్యంత సాహసో పేతమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మలయాళంలో జయసూర్య హీరోగా రూపొందుతున్న భారీ పీరియాడిక్ ఫిల్మ్ -కథనార్: ది వైల్డ్ సోర్సెరర్- లో అనుష్క నటిస్తోన్న సంగతి తెలిసిందే.అనుష్క నటిస్తోంది అంటే కచ్చితంగా హీరోయిన్ పాత్ర అనే అనుకున్నారంతా. మీడియాలో సైతం ఇప్పటి వరకూ అలాగే ప్రొజెక్ట్ అయింది. కానీ అసలు సంగతేంటంటే? ఆమె హీరోయిన్‌గా కాదు. ఓ పవర్‌ఫుల్ విలన్‌గా కనిపించబోతుంది అన్నది తాజా అప్ డేట్. సినిమాలో అనుష్క పోషించబోయే పాత్ర పేరు నీల గా తెలిసింది. దీంతో నీల పాత్రపై ఆసక్తి మొదలైంది. ఆ పాత్ర ఎలా ఉంటుంది? అన్న దానిపై అప్పుడే డిస్కషన్స్ షురూ అయ్యాయి. ఒక మాంత్రికుడి కథాంశంతో సాగే ఈ చిత్రంలో కథానాయకుడికి సవాల్ విసిరే శక్తివంతమైన విలన్ పాత్రలో అనుష్కను కనిపిం చనుందని కథనాలొస్తున్నాయి.అనుష్క ఇంత వరకూ నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలు పోషించలేదు. సున్నితమైన పాత్రలతోనే ప్రేక్షకుల్ని మెప్పించింది. కానీ అరుంధతితో అనుష్క అసాధరణ నటనకు మాత్రం తెలుగు ప్రేక్షకులంతా జేజేలు కొట్టారు అన్నది అంతే వాస్తవం. ఆ తర్వాత ఆ తరహా రోల్ మరే చిత్రంలో పడలేదు. తెలివిగా అదే కోణాన్ని మాలీవుడ్ డైరెక్టర్ ఎన్ క్యాష్ చేసే ప్రయత్నం ప్రశంసనీయం. ఆ పాత్రలో ఆమె కళ్లు, గంభీరమైన రూపం , డైలాగ్ డెలివరీ విలన్ పాత్రకు అదనపు బలాన్ని ఇస్తాయని మేకర్స్ నమ్ముతున్నారు. -కథనార్ -చిత్రం కేవలం మలయాళంలోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. వర్చువల్ ప్రొడక్షన్ టెక్నాలజీతో రూపొందుతున్న ఈ సినిమాలో అనుష్క పాత్ర సినిమాకే హైలైట్ అవుతుందని చిత్ర యూనిట్ ధీమాగా ఉంది.హీరోయిన్ డామినేట్ చేస్తుందని హీరోలు భయపడే ఈ రోజుల్లో అనుష్క మాత్రం తన స్టార్ ఇమేజ్‌ను పక్కన పెట్టి కథ కోసం విలన్‌గా మారడం ఆమె వృత్తి నిబద్ధతకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఒక హీరోయిన్ గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా విలన్‌గా మారి తనలోని మరో కోణాన్ని ఆవిష్క రించుకోవడం ఆమె కెరీర్‌కు కొత్త మలుపునిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. -బాహుబలి- తర్వాత అనుష్క నుంచి రిలీజ్ అవుతోన్న ఒక భారీ స్థాయి చిత్రం కావడంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.

# ఒక్క రోజులోనే కోటిన్నర ఖర్చు చేసిన నిర్మాత!




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా డ్రాగన్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. -కేజీఎఫ్-, -సలార్- చిత్రాలను మించి డ్రాగన్ ఉంటుందనే ప్రచారం ఇప్పటికే పతాక స్థాయిలో జరుగుతోంది. సినిమా నెక్ట్స్ లెవల్ యాక్షన్ సన్నివేశాలతో నిండిపోతుందని అభిమానుల అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టే సినిమా కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈనేపథ్యంలో సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల చిత్ర యూనిట్ జోర్డాన్ దేశంలోని అందమైన లోకేషన్లలో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసింది.అక్కడ ఒక్క రోజు షూటింగ్ కోసమే నిర్మాత దాదాపు కోటిన్నర రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిసింది. ఒకే ఒక్క రోజు షూటింగ్ కోసం ఇంత భారీ మొత్తం వెచ్చించడం అనేది చాలా అరుదుగా జరుగుతోంది. గతంలో -బాహుబలి-, -ఆర్ ఆర్ ఆర్- లాంటి చిత్రాల కోసమే ఈ రేంజ్లో ఖర్చు చేసారు. ఆ తర్వాత మరే చిత్రానికి ఇంత ఖర్చు రూపంలో జరగలేదు. సహజంగా సెట్స్ కోసం కోట్లు ఖర్చు చేస్తారు. కానీ వన్ డే షూట్ కోసం మాత్రం కోటి ఖర్చు చేయడం అన్నది అరుదుగానే చెప్పాలి. కేవలం లొకేషన్ పర్మిషన్లు, భారీ క్రూ వసతి, అత్యాధునిక సాంకేతిక పరికరాల కోసమే ఈ స్థాయిలో వ్యయం చేసినట్లు సమాచారం.ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే విజువల్ గ్రాండియర్. -కేజీఎఫ్-, -సలార్- చిత్రాలతో ఆయన సృష్టించిన ఇంపాక్ట్ అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఎన్టీఆర్ కోసం అంతకు మించిన ఒక పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. జోర్డాన్ వంటి దేశాల్లో షూటింగ్ చేయడం వల్ల వచ్చే విజువల్ క్వాలిటీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి ఫ్రేమ్ రిచ్‌గా ఉండాలనే ఉద్దేశంతో నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా ఇంత భారీ బడ్జెట్‌ను కేటాయించారు. ఈ భారీ వ్యయం వెనుక మరో ఇంట్రెస్టింగ్ రీజన్ కూడా ఉంది. షూటింగ్‌లో పాల్గొన్న అంతర్జాతీయ సాంకేతిక నిపుణులు , భారీ తారాగణం వంటివి కూడా కారణాలే.యాక్షన్ సన్నివేశాల కోసం విదేశీ స్టంట్ మాస్టర్లను రంగంలోకి దించారు. రాజీ లేని నిర్మాణం, ప్రశాంత్ నీల్ విజన్, ఎన్టీఆర్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ అన్నీ కలిపి సినిమాను నెక్ట్స్ లెవల్లో నిలబెట్టే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్

# ‘ఉస్తాద్ భగత్ సింగ్’ మూవీ రివ్యూ




**నటీనటులు: పవన్ కళ్యాణ్ - శ్రీలీల - రాశి ఖన్నా - పార్తీబన్ - కేఎస్ రవికుమార్ - రావు రమేష్ - ప్రభాస్ శీను - ప్రవీణ్ - సత్యం రాజేష్- గౌతమి తదితరులు**
**సంగీతం: దేవిశ్రీ ప్రసాద్**
**నేపథ్య సంగీతం: తమన్**
**స్క్రీన్ ప్లే: దశరథ్ - రమేష్ రెడ్డి**
**నిర్మాతలు: నవీన్ యెర్నేని - వై.రవిశంకర్**
**కథ - మాటలు - దర్శకత్వం: హరీష్ శంకర్**

**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో వచ్చిన ‘గబ్బర్ సింగ్’ ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. సుదీర్ఘ విరామం తర్వాత ఈ కాంబినేషన్లో తెరకెక్కిన ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఈ రోజే భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఆ అంచనాలను ఈ సినిమా ఏ మేర అందుకుందో చూద్దాం పదండి.**

**కథ**: భగత్ సింగ్ (పవన్ కళ్యాణ్) ఒక అనాథ. అతడిని ఆదరించి అన్నీ చూసుకున్న గురువు చంద్రశేఖర రావు (కేఎస్ రవికుమార్) తర్వాత రాజకీయాల్లోకి వెళ్ళి అంచెలంచెలుగా ఎదిగి సీఎం అవుతాడు. కానీ తాను సీఎం అవ్వాలని చూస్తున్న నల్ల నాగప్ప (పార్తీబన్).. ముఖ్యమంత్రి మీద దాడి చేస్తాడు. తాను సీఎం కుర్చీలో కూర్చుంటాడు. ఈ స్థితిలో భగత్ రంగంలోకి దిగుతాడు. దిగాక అతను ఏం చేశాడు? నల్ల నాగప్పతో అతడి గొడవ ఎక్కడి దాకా వెళ్ళింది? పూర్వాశ్రమంలో భగత్ ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానం తెర మీదే తెలుసుకోవాలి.

**కథనం – విశ్లేషణ:** స్టార్ హీరోల సినిమాల్లో ఎప్పుడో కానీ కొత్త కథలు ఆశించలేం. కథ పాతగా ఉన్నా సరే.. ఎలివేషన్లు సరిగా కుదిరితే.. కొన్ని ఫ్యాన్ మూమెంట్స్ పడితే.. కమర్షియల్ మసాలాలు కూడా తోడైతే.. అది పైసా వసూల్ సినిమాలా తయారవుతుంది. అభిమానులు.. మాస్ ప్రేక్షకులు కనెక్టయితే బాక్సాఫీస్ ఫలితం కూడా ఆశించిన స్థాయిలో వస్తుంది. ‘ఉస్తాద్ భగత్ సింగ్’ను ఈ తరహా సినిమాగా మలచడానికే ప్రయత్నించాడు దర్శకుడు హరీష్ శంకర్. ఈసారి అతడికి ‘దబంగ్’లా మంచి అరువు కథ దొరకలేదు. అతను ఒకప్పుడంత గొప్ప ఫాంలోనూ లేడు. సొంత కథతో.. ఇప్పుడున్న ఫాంలో తన వంతుగా గట్టి ప్రయత్నమే చేశాడు. రొటీన్ టెంప్లేట్లో సాగే సినిమానే అయినా.. పవన్ అభిమానులను-మాస్ ప్రేక్షకులను అలరించే అంశాలకైతే ఇందులో లోటు లేదు. ఇది సూపర్ అనిపించే సినిమా కాదు. అలా అని బాలేదు అన్న ఫీలింగ్ కూడా కలిగించదు. రెండున్నర గంటలు అలా అలా టైంపాస్ చేయించి.. జస్ట్ ఓకే అన్న భావన కలిగిస్తుంది.


స్టార్ హీరోల సినిమాలంటే కొత్త కథల కోసం బుర్రలు బద్దలు కొట్టుకోవడం కంటే ఆల్రెడీ చూసిన కథలనే ఇటు అటు తిప్పి వడ్డించేయడం కమర్షియల్ డైరెక్టర్లకు అలవాటే. ఐతే ప్రతిసారీ కొత్త కథ కూడా అవసరం లేదు. పాత కథనే కొత్త ట్రీట్మెంట్ తో చెప్పొచ్చు. పవన్ చివరి చిత్రం ‘ఓజీ’ సంగతే తీసుకుంటే.. అదేం కొత్త కథ కాదు. కానీ సుజీత్ ఆ కథకు ఇచ్చిన ట్రీట్మెంట్.. తన టేకింగ్.. పవన్ ను ప్రెజెంట్ చేసిన విధానం అభిమానులకు గూస్ బంప్స్ ఇచ్చాయి. సామాన్య ప్రేక్షకులకు కూడా అది డీసెంట్ గానే అనిపించింది. హరీష్ శంకర్ నుంచి ఆ స్టైల్ ఆఫ్ మేకింగ్.. అందులోనూ తన కెరీర్లో ఈ దశలో ఎవరూ ఆశించరు కానీ.. ‘గబ్బర్ సింగ్’లో చూపించిన మెరుపులను మాత్రం కోరుకుంటారు. కానీ హరీష్ ఆ స్థాయిలో ప్రేక్షకులను వినోదంలో ముంచెత్తలేకపోయాడు. అప్పుడు ‘దబంగ్’ను పవన్ శైలికి తగ్గట్లుగా అద్భుతంగా పవరీకరించిన హరీష్ శంకర్.. ఈసారి సొంత కథతో ఓ మొస్తరుగా అనిపించే వంటకం వడ్డించాడు. హీరోకు ఒక గతం.. అందులో విలన్ తో వైరం.. ఆపై ఒక విషాదం.. దానికి బదులుగా ప్రతీకారం.. ఇలా ఎన్నో ఏళ్ల నుంచి చూస్తున్న కమర్షియల్ ఫార్మాట్లోనే అతను వెళ్లిపోయాడు. ఐతే ఈ ఫార్మాట్లోనే వినోదాన్ని పంచేలా సన్నివేశాలు రాసుకున్నాడు. పవన్ సీరియస్ స్టైల్ విడిచిపెట్టి సరదాగా కనిపించడం.. మళ్లీ తన పాత మేనరిజమ్స్ అన్నీ చూపించడం.. హరీష్ మార్కు పంచ్ డైలాగులకు తన స్టైల్ జోడించి పేల్చడం వల్ల.. సన్నివేశాలు వినోదాన్ని పంచుతాయి. మధ్య మధ్యలో పవన్ హుషారుగా స్టెప్పులేసిన పాటల వల్ల కూడా అభిమానులు ఎంటర్టైన్ అవుతారు.

పాటలతో మెడ్లీ పెట్టడం అన్నది చాలా సినిమాల్లో చూసిన వ్యవహారమే అయినా.. పవన్ చేయడం వల్ల అది ఎంటర్టైనింగ్ గా అనిపిస్తుంది. ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే పవన్-శ్రీలీల రొమాంటిక్ ట్రాక్ ఆకట్టుకుంటుంది. అది కూడా కొత్తగా అనిపించకపోయినా.. వినోదాన్ని పంచుతుంది. ఈ ఇద్దరి మధ్య వచ్చే ‘తొలిప్రేమ’ పాట అభిమానులను చాలా ఏళ్లు వెనక్కి తీసుకెళ్తుంది. సినిమాకు దీన్ని మేజర్ హైలైట్ గా చెప్పొచ్చు. అలాగే ఫ్లాష్ బ్యాక్ లో పాత బస్తీకి వెళ్లి టెర్రరిస్టును పట్టుకొచ్చే ఎపిసోడ్.. విలన్ ఇంటికి వెళ్లి అతడికి పెద్ద షాకిచ్చే సన్నివేశం.. అభిమానులకు గూస్ బంప్స్ ఇస్తాయి. ముఖ్యంగా పాత బస్తీ ఎపిసోడ్లో వాస్తవ పరిస్థితులకు దగ్గరగా.. జాగ్రత్తగా హరీష్ రాసిన డైలాగులు బాగా పేలాయి. ప్రథమార్థం వరకు సోసోగా అనిపించే ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ద్వితీయార్థంలో మాత్రం గ్రాఫ్ పెంచుకుంటుంది. క్లైమాక్స్ మామూలుగా అనిపించినా.. ఓవరాల్ గా సినిమా నాట్ బ్యాడ్ అనే ఫీలింగ్ తీసుకొస్తుంది. ఇది కొత్త సినిమా కాదు.. వారెవా అనిపించదు. అదే సమయంలో భరించలేని విధంగా లేదు. టైంపాస్ వినోదానికి ఢోకా లేదు. అభిమానులకైతే ‘ఉస్తాద్’ పైసా వసూల్ అనే అనిపిస్తుంది.

నటీనటులు: తన అభిమానులను అలరించడమే లక్ష్యంగా తీసిన సినిమాలో పవన్.. వారు మెచ్చే రీతిలో కనిపించాడు. ఆయన చాలా ఏళ్ల తర్వాత ఫన్ టచ్ ఉన్న పాత్ర చేశారిందులో. ఓవైపు పవర్ ఫుల్ గా సాగుతూనే.. ఇంకోవైపు వినోదం కూడా పంచుతుందా పాత్ర. తన మార్కు మేనరిజమ్స్ చూపించడంతో పాటు చిరంజీవి.. మహేష్ బాబు.. జూనియర్ ఎన్టీఆర్-రామ్ చరణ్ లాంటి హీరోల పాటలకు పవన్ తన స్టయిల్లో స్టెప్పులు వేయడం విశేషం. సూపర్ స్టైలిష్ గా కనిపించడంతో పాటు చాలా గ్యాప్ తర్వాత కష్టపడి డ్యాన్సులు చేయడం ద్వారా అభిమానులను అలరించడానికి శక్తిమేర ప్రయత్నించాడు పవన్. ఆయన పెర్ఫామెన్స్ కూడా బాగానే సాగింది. శ్రీలీల.. పవన్ పక్కన కొంచెం చిన్నమ్మాయిలా కనిపించింది. గీత పాత్రలో ఆమె లుక్.. అభినయం బాగానే సాగాయి. రాశి ఖన్నా నటన పర్వాలేదు. ఆమె పాత్ర కాస్త గ్లామర్ కోణంలో సాగింది. పార్తీబన్ తమిళంలో మంచి పేరున్న నటుడే కానీ.. ఆయనకు రొటీన్ విలన్ పాత్ర ఇచ్చాడు హరీష్ శంకర్. కేఎస్ రవికుమార్ క్యారెక్టర్ కూడా మామూలుగా అనిపిస్తుంది. రావు రమేష్ కూడా తన ప్రత్యేకతను చాటలేకపోయాడంలో తన పాత్రలో లోపమే కారణం. సినిమాలో ఇంకా చెప్పుకోదగ్గ పాత్రలు.. పెర్ఫామెన్సులు ఏమీ లేవు.

**సాంకేతిక వర్గం:** ‘గబ్బర్ సింగ్’ కాంబినేషన్ అంటే.. పాటల మీద చాలా అంచనాలు పెట్టుకుంటాం. కానీ దేవిశ్రీ ప్రసాద్ ఇప్పుడిచ్చిన పాటలు ఓ మోస్తరుగా అనిపిస్తాయి. ఎత్తరా ఎత్తరా.. దేఖ్ లేంగే సాలా.. పాటలు కొంచెం హుషారు పుట్టిస్తాయి. తమన్ నేపథ్య సంగీతం కమర్షియల్ సినిమాల ఫార్మాట్లో సాగింది. కొన్ని చోట్ల మరీ లౌడ్ బీజీఎంతో ఇబ్బంది పెట్టాడు. కొన్నిచోట్ల ఓకే అనిపించాడు. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. దశరథ్-రమేష్ రెడ్డిలతో కలిసి హరీష్ శంకర్ వండిన స్క్రిప్టులో కొత్తదనం లేదు కానీ.. పవన్ శైలికి తగ్గ ఎంటర్టైనింగ్.. ఎలివేషన్ సీన్ల మీద బండి నడిపించాడు. హరీష్ డైలాగులు బాగానే పేలాయి. ‘ఓజీ’ స్థాయిలో కాదు కానీ.. పవన్ ను అభిమానులు మెచ్చేలా చూపించాడు. ఆయన్నుంచి మంచి పెర్ఫామెన్స్ రాబట్టుకున్నాడు. హరీష్ టేకింగ్ కొత్తగా అయితే అనిపించదు.

# హీరోయిన్ డామినేట్ చేస్తుందంటే? హీరోలు సహించలేరా!



సినీ పరిశ్రమలో హీరోల ఆధిపత్యం గురించి? వారు ప్రదర్శించే అభద్రతా భావం గురించి బాలీవుడ్ నటి తాప్సీ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. తన సినిమాల్లో తన పాత్ర కంటే హీరో పాత్ర తక్కువగా ఉందంటే, నటించడానికి చిన్న హీరోలు కూడా వెనకడుగు వేస్తున్నారని తాప్సీ కుండబద్దలు కొట్టింది. కథ బాగున్నా? కేవలం హీరోయిన్ డామినేట్ చేస్తుందనే భయంతోనే కొంత మంది హీరోలు ప్రాజెక్టులను వదులుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. చాలా మంది హీరోలు అభద్రతా భావంతోనే పని చేస్తున్నారని అమ్మడు విమర్శించింది. స్క్రీన్‌పై హీరోయిన్ హైలైట్ అయితే తమ ఇమేజ్ దెబ్బతింటుందని కొంత మంది హీరోలు భావిస్తున్నాంది.ఒక కథకు ప్రాధాన్యతనిచ్చి, అందులో తన పాత్ర పరిధి ఎంత ఉన్నా? నటించే జెన్యూన్ హీరోలు నేటి కాలంలో కరువయ్యారని పేర్కొంది. కేవలం హీరో సెంట్రిక్ సినిమాలకే ప్రాధాన్యత ఇచ్చే ధోరణి మారాలని అమ్మడు డిమాండ్ చేసింది. తాప్సీ గతంలో నటించిన -పింక్-, -తప్పడ్-, -బద్లా- వంటి చిత్రాల్లో ఆమె పాత్రలే కథను నడిపించాయి. ఇలాంటి లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటించడానికి అగ్ర హీరోలను పక్కన పెడితే? కనీసం అప్ కమింగ్ హీరోలు కూడా ఆసక్తి చూపకపోవడం ఆశ్చర్యకరంగా ఉందంది. హీరోయిన్ పక్కన సెకండ్ లీడ్ గా కనిపిస్తే తమ మార్కెట్ పడిపోతుందనే అపోహలో హీరోలు ఉన్నారని అభిప్రాయపడింది.-సినిమా అనేది ఒక టీమ్ వర్క్ అని, కథ డిమాండ్ మేరకు ఎవరి పాత్రకైనా ప్రాధాన్యత ఉండవచ్చని హీరోలు గుర్తించడం లేదంది. కేవలం తన పాత్రే గొప్పగా ఉండాలి. హీరోయిన్ పాటలకే పరిమితం కావాలి అనే పాతకాలపు ఆలోచనల నుంచి పరిశ్రమ బయటకు రావాలని కోరింది. జెన్యూన్ గా కథను ప్రేమించే నటులు ఉంటేనే? వైవిధ్య మైన సినిమాలు వస్తాయని అభిప్రాయపడింది. ఇప్పుడీ వ్యాఖ్యలు హీరోల్లో ఎలాంటి ప్రకంపనలు రేపుతాయో చూడాలి. కానీ తాప్సీ వ్యాఖ్యలు పరిశ్రమలోని పురుషాధిక్యతను , హీరోల ఆలోచనా విధానాన్ని ప్రశ్నిస్తున్నాయి.గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా? బలమైన పాత్రలు చేయాలనుకునే హీరోయిన్లకు హీరోల నుంచి సరైన సహకారం అందలేదన్నది అర్థమవుతుంది. మరి రాబోయే రోజుల్లో అయినా హీరోలు తమ అభద్రతా భావాన్ని వీడి కథా బలమున్న చిత్రాల్లో హీరోయిన్లతో కలిసి సమానంగా నటిస్తారో? లేదో ? చూడాలి. చిత్ర పరిశ్రమలో మేల్ డామినేషన్ అనేది ఉన్నది వాస్తవం. దీనిపై ఇప్పటికే చాలా మంది హీరోయిన్లు తమ గళాన్ని వినిపించారు. హీరోలతో సమాన పారితోషికాలు తమకెందుకు ఇవ్వరని గొంతెత్తిన సందర్భాలెన్నో. అలాగే ఆన్ సెట్స లో హీరోతో సమానంగా తమనెందుకు ట్రీట్ చేయరని చాలా మంది నటీమణులు ఓపెన్ అయ్యారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM